17వ వసంతంలోకి

సూర్య

అనంతపురం | శ్రీ సత్యసాయి

శనివారం | 24 ఫిబ్రవరి 2024 | పేజీలు 12

## రూ.1.70 కోట్లతో

# ఆలయ అభివృద్ధి పనులు

### దేవస్థాన అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



**గుత్తి, మేజర్ న్యూస్ :**

మండలంలోని తొండపాడు గ్రామంలో వెలిసిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి, శ్రీ మాణిక్య రంగనాథ స్వామి వచ్చే భక్తుల కోసం రూ.1.70 కోట్లతో ఆలయ అభివృద్ధిపనులు, పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నామని శ్రీ మాణిక్య రంగనాథ స్వామి దేవస్థాన అభివృద్ధి కమిటీ ఆలయ ధర్మకర్త మాకం శ్రీకాంత్, అధ్యక్షులు జివి. రామన్, ప్రధాన కార్యదర్శి జయవరం అశ్వర్థరంగయ్య తెలిపారు. కళ్యాణ మండపంలోని కమిటీ కార్యాలయంలో శుక్రవారం వారు విలేకరు లతో మాట్లాడుతూ మాణిక్య రంగనాథ స్వామి, బొలి కొండ రంగనాథ స్వామి స్వరూపం అన్నారు. మాణిక్య రంగనాథ స్వామి దేవస్థాన అభివృద్ధి కమిటీ 1990లో ఏర్పాటయింద న్నారు. సభ్యుల

మిగతా 3లో



## వైద్య వృత్తిలో

# విలువలు పాటించాలి..

- విలువలతో కూడిన వైద్యమందించాలి
- నాణ్యమైన వైద్యంతో ఆరోగ్యం అందించాలి
- ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ ఎస్‌వికె ప్రసాద్ రెడ్డి

05

## 25న గ్రూప్- 2 పరీక్షలకు

# ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి

- ఎక్కడా చిన్న తప్పు జరగరాదు
- ఉదయం 10:30 గంటల నుంచి 01:30 గంటల వరకు పరీక్షలు
- హాజరుకానున్న 32,391 మంది అభ్యర్థులు
- జిల్లాలో 111 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి




**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

ప్రభుత్వం ఈనెల 25వ తేదీన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గ్రూప్- 2 పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈనెల 25వ తేదీన నిర్వహించనున్న ఏపీపీఎస్సీ, గ్రూప్- 2 పరీక్షలపై రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెం డెంట్ లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్- 2 సర్వీసెస్ కింద నిర్వహించనున్న (స్క్రీనింగ్ టెస్ట్)ఆబ్జెక్టివ్ టైప్ పరీక్షలను ఈనెల 25వ తేదీన ఆదివారం నిర్వహించను న్నారన్నారు. ఉదయం 10:30 గంటల నుంచి 01:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, 32,391 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. జిల్లాలో 111 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నా యని, ఇందుకోసం 38 రూట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 38 మంది రూట్ ఆఫీసర్లు ( సీనియర్ జిల్లా స్థాయి అధికారులు), 111 మంది లైజన్ ఆఫీసర్స్ (మండల స్థాయి అధికారులు)లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎక్కడా చిన్న తప్పు జరగ కుండా పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలన్నారు.

మిగతా 03

## నేడు బూదగవి సూర్యనారాయణ స్వామి

# హుండీల లెక్కింపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని చారిత్రాత్మక బూదగవి సూర్యనారాయణ స్వామికి రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తాదులు సమర్పించిన కానుకలను నేడు ( శనివారం ) లెక్కించనున్నట్లు సమూహ ఆలయ కార్యనిర్వాహ ణాధికారి అంగదాల కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం సమూహ ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల కృష్ణయ్య హుండీల లెక్కింపు వివరాలను వెల్లడించారు. 2024 ఫిబ్రవరి 24న (నేడు శనివారం) ఉదయం 11 గంటలకు హుండీలను లెక్కించనున్నట్లు చెప్పారు. దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో హుండీల్లో ఆదిత్యునికి భక్తులు సమర్పించిన నగదు కానుకలను లెక్కించనున్నట్లు ఆయన వివరించారు. ఆలయ హుండీల లెక్కింపు చర్యల్లో భాగంగా భక్తాదులు, గ్రామస్తులు పాల్గొనాలని సమూహ ఆలయ

మిగతా 04







## గంజాయి విక్రేతలపై

# పోలీసుల ఉక్కుపాదం

- ఏడుగురు గంజాయి విక్రేతలను అరెస్టు చేసిన గుంతకల్లు ఒన్ టౌన్ పోలీసులు
- మీడియాకు వివరాలు వెల్లడించిన
- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

గుంతకల్లు పట్టణానికి చెందిన షికారి నాగు, కర్నూల్ జిల్లాకు చెందిన నర్సప్ప, బికేఎస్ కు చెందిన నిస్సా ర అహ్మద్, తాటిచెర్ల గ్రామానికి చెందిన మేకల ప్రసాద్, గుంతకల్లుకు చెందిన షికారి మంజుల, కర్నూలు జిల్లాకు చెందిన ఎర్ర తోట లక్ష్మన్న, పోయింటి ఈరన్న లను అరెస్ట్ చేశామని జిల్లా ఎస్పీ కే కే ఎన్ అన్బురాజన్ మీడియా సమావేశం నిర్వహించి వెల్లడించారు. ఈ ముఠాలోని షికారి నాగు, నరసప్ప, నిస్సార్ అహమ్మద్, మేకల ప్రసాద్ , షికారి మంజులలు ముఠాగా ఏర్పడి మిగితా ఇద్దరు నిందితులైన ఎర్రతోట లక్ష్మణ్ణ, పోయింటి ఈరన్నల నుండీ గంజాయి కొనుగోలు చేస్తారు. ఒక కిలో రూ. 11 వేలుకు కొనుగోలు చేసి కిలో గంజాయి ని 300 ప్యాకెట్లుగా మార్చుకుంటారు. ఇలా... ఒక్కో ప్యాకెట్ ను రూ. 150 ప్రకారం గుంతకల్లు, అనంతపురం, బుక్కరాయసముద్రం, గుత్తి, తదితర ప్రాంతాలలో విక్రయించి అధిక సొమ్ము చేసుకుంటున్నారు. గుంతకల్లు డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో గుంతకల్లు ఒన్ టౌన్ సి.ఐ రామ సుబ్బయ్య ఆధ్వర్యంలో సిబ్బంది మూర్తి, లక్ష్మినారా యణ, శివ, రమేష్ లు ప్రత్యేక బృందంగా ఏర్పడి ప్రత్యేక నిఘా వేశారు. పక్కా సమాచారంతో షికారి నాగు, నరసప్ప, నిస్సార్ అహమ్మద్, మేకల ప్రసాద్ , షికారి మంజులలను శుక్రవారం గుంతకల్లు షికారి కాలనీ సమీపంలో అరెస్టు చేశారు. అనంతరం ఎర్రతోట లక్ష్మణ్ణ, పోయింటి ఈరన్నలను గుంతకల్లులోని ఆలూరు రోడ్డులో పట్టుకున్నారు. గంజాయి విక్రేతల ముఠాను పట్టుకున్న గుంతకల్లు ఒన్ టౌన్ సి.ఐ రామసుబ్బ య్య ఆధ్వర్యంలో సిబ్బంది మూర్తి, లక్ష్మినారాయణ, శివ, రమేష్ ల బృందాన్ని జిల్లా ఎస్పీ అభినందించారు.

## అందరికీ గుర్తుండిపోయే

# వాడే వాలంటీర్

### - ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం.పామిడి మండల ప్రజా పరిషత్ ఆఫీస్ ఆవరణలో వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ గిరిజమ్మ, గుంతకల్ నియోజకవర్గం శాసనస భ్యులు వై వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముందుగా గ్రామ వాలంటీర్ మన రాష్ట్రంలో జరుగుతున్నటు వంటి సంక్షేమం గురించి మాట్లాడుతూ మాలాంటి ఎంతోమందికి ఒక దారి చూపిం చి ఆ దారిలో పదిమందికి మా వంతు సహా యం అందే విధంగా భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని

మిగతా 03

## ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ఇంటింటికి మెట్టు - టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి



**కనేకల్, మేజర్ న్యూస్ :** నేడు శనివారం ఉదయం కణేకల్ మండలం అంబాపురం మరియు గెనిగేరా, జక్కలవడికి, కొత్తపల్లి గ్రామంలో ఇంటి ఇంటింటికి మెట్టు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ మెట్టు విశ్వనాథ్ రెడ్డి పాల్గొంటారన్నాను. కావున మండలంలో వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జెడ్పిటిసి, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపిటీసీ,సర్పంచులు వైస్ సర్పంచులు, సచివాలయం కన్వీనర్లు, గృహ రథసారతులు, వార్డ్ మెంబర్లు జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్లు, వివిధ అనుబంధ విభాగాల కమిటీ మెంబర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## సంత్ గాడ్గేబాబా జయంతి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** సంతు గాడ్గే బాబా జయంతి వేడుకలు తాడిపత్రి పట్టణంలో వైయస్సార్ సర్కిల్ నందు శుక్రవారం బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా రజక సెల్ కన్వీనర్ గుజ్జారి సుబ్బరాయుడు, భారతీయ జనతా ఓబీసీ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ యల్లన్నగారి రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సంత్ గాడ్గే బాబా ఆశయాలను కొనసాగించాలని కోరుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయ సాధనతో మురికి బట్టలను శుభ్రం చేసి సమాజంలోప్రతి ఒక్కరిని పరిశుభ్రంగా చూపిస్తూ సమాజం కోసం అనునిత్యం శ్రమిస్తున్న టువంటి రజక చేతి వృత్తిదారుల పాదాలు కడిగి శాలవాలతో పూలదండలతో ఘనంగా సన్మానం జరిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కర్నూలు జిల్లా ఇన్చార్జి జంగం రెడ్డి అంకాల్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీ రంగయ్య,రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంఘచలక్ చిరంజీవులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ,బిజెపి పట్టన అధ్యక్షులు ఆంజనేయులు జిల్లా గ్రంధాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శివ సంజీవ బిజెపి ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు నాగరాజు, రంగనాయకులు, రాధాకృష్ణ వీరభద్ర కంబగిరి మండల శివ,ఈశ్వర్ రాజు సంజీవరెడ్డి, వేణు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష.. పేదల పాలిట వరం..

### - కురుకురు సూర్యనారాయణ రెడ్డి



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష పేదల పాలిట వరమని మండల వైకాపా నాయకులు పి.కొత్త పల్లి మాజీ సర్పంచ్ కురుకూరు సూర్య నారాయణ రెడ్డి అన్నా రు. మండల పరిధి లోని పి కొత్తపల్లి గ్రామ సచివాలయం యందు డాక్టర్ కల్పనా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథి గా మాజీ సర్పంచ్ విచ్చేశారు. అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద లకు మంచి చేయాలనే ఉద్దేశ్యం తో ఈ మహో న్నత కార్యక్రమం తీసుకు వచ్చారని కొని యాడారు. శిబిరం లో 373 మందికి వైద్య పరీక్షలు, 34 మందికి కంటి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సి.ఎచ్ వో రామచంద్రా రెడ్డి, సూపర్ వైజర్ సుధాకర్, ఏ.ఎన్.యం ఈశ్వరమ్మ, ఎం.ఎల్. హేచ్.పి గాయత్రీ, తస్లమ్, మాధురి, హరిత, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, శ్రీనివాసులు రెడ్డి, లాబ్ టెక్నీషియన్ శంకర్, ఫార్మసిస్ట్ చిన్నయ్య, కార్యదర్శి నరేష్, డీ.ఈ.వో భార్గవి, ఆశా కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వం నుండి ఓటు ద్వారా బుద్ధి చెప్పి రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని ప్రజలకు జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమె న్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పిలుపుని చ్చారు. శుక్రవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 35వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 28వ డివిజన్ అశోక్ నగర్ లో పర్యటించి అక్కడ మహిళలతో మమేకమై స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వ స్థాపన అనంతరం డివిజన్ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అందుకు మీరు చేయాల్సిందల్లా జనసేన టీడీపీలకు ఓటు వేసి ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని సూచించారు. రాష్ట్ర ప్రగతి ఉమ్మడి ప్రభుత్వ స్థాపనతోనే సాధ్యమని జగన్ రెడ్డి పరిపాలన రాక్షసత్వాన్ని తలపిస్తోందని అన్ని వర్గాల ప్రజలు వైకాపా ప్రభుత్వ హయాంలో నరక యాతన అనుభవిస్తున్నారని అంటూ ఉమ్మడి పార్టీల మేనిఫెస్టోలోని ముఖ్యమైన అంశాలను మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమం జనసేన పార్టీ 28వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి కమతం చంద్రకల, నగర ప్రధాన కార్యదర్శి కమతం వెంకట నారా యణ,పెండ్యాల చక్ర్రపాణి, టీడీపీ 28వ డివిజన్ ఇంచార్జీ మనోహర్, నాయ కులు మోహన్,బాషా వీర మహిళలు పాల్గొన్నారు

## ఘనంగా మొదలైన బుదిగుమ్మ శ్రీ హనుమంతరాయ స్వామి తిరునాళ్ళు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శ్రీరామ రామ రామేతి రమే రమే మనోరమే సహస్రనామ తతుల్యం వానరయుధ ముఖ్యం శ్రీ రామదూతం శిరసా నమామి మనోజవం మారుత తుల్య వేగం జితేంద్రియం బుద్ధి మాతమం వాతాత్యజం వానర యూద ముఖ్యం శ్రీరామదూతం శిరసానమామి అని మొదలై శ్రీ ఆంజనేయస్వామి తిరునాళ్ల శ్రీ శోభకృత్ నామ సంవత్సరం మాఘ శుద్ధ చతుర్దశి శుక్రవారం మొదలై ఆదివారం వరకు జరుగులాగున నిశ్చయించారు. అందులో భాగంగా శుక్రవారం మాఘ శుద్ధ చతుర్దశి ఉదయం శ్రీవారికి వేకువ జామున శుద్ధోదక స్నానం పంచామృత అభిషేకాలు అలంకరణం అష్టోత్తర కుంకమార్చనలు చాలీసా పారాయణం నివేదన మహా మంగళహారతి తీర్థ ప్రసాదవినియోగం నిర్వహించడం, అనంతరం వచ్చిన భక్తాదులకు భోజన వసతి కల్పించడం జరిగింది. ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంకాలం శ్రీ స్వామివారికి ప్రదోషకాలపూజ కుంకుమార్చన పుష్పార్చనలు రాత్రికి నివేదన తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించడం జరిగిందని పూజారి జ్ఞానేశ్వర్ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పి గురు ప్రసాద్, ఉప కమిషనర్ దేవాదాయ శాఖ కర్నూలు జడ్పిటిసి కె. మమత, త్రిలోక్ రెడ్డి, సర్పంచ్ రామ కృష్ణమ్మ, ఎంపిటీసీ వీర బోమన్న, ధర్మకర్త తిమ్మారెడ్డి, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త ఈశ్వరమ్మ, సలహాదారుడు జయ చంద్రశర్మ, పూజారి వాసుదేవరావు లు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలన్నీ కార్యనిర్వహణ అధికారి శోభ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

## స్టీల్ ప్లాంట్ సాధన కోసం యువత ముందుకు రావాలి

### స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు బీఎమ్ నాదల్



**డి హీరేహాల్ మేజర్ న్యూస్ :** రాయదుర్గం ప్రాంతంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు కోసం యువత ముందుకు రావాలని రాష్ట్రంలోని రాయదుర్గం ఒక గొప్ప స్టీల్ ప్లాంట్ హబ్బుగా మార్చాలని యువతకు జీవనోపాధి కల్పించేందుకే ఈ స్టీల్ ప్లాంట్ ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ఉద్యమ కమిటీ కన్వీనర్ బిఎం నాదెల్ యువతకు పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లాలో రాయదుర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతం కరువు కాటకాలకు ఆనవాలుగా ఉన్న ప్రాంతం వలసలే శిరోధార్యం అంటూ జీవన ప్రమాణాల కోసం బ్రతుకు జీవుడా అంటూ పట్టణాలకు వెళ్లవలసిన దుస్థితి ఏర్పడిందని పలువురు రైతులు ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాయదుర్గం.అభివృద్ధి చెందాలంటే సాగునీరు లేదా పరిశ్రమలనైనా స్థాపించాలి అని కొందరు మేధావులు విశ్లేషిస్తున్నారు. ఈ ప్రాంతంలో వర్షాలు సకాలంలో కొరకపోవడంతో గత్యంతరం లేక వేసిన పంటలు రాక పెట్టిన పెట్టుబడులు తీరక అప్పులు ఊబిలో కూరుకుపోయి చేసిన అప్పులు మూటగట్టుకుని బ్రతక జీవనం కోసం వలసలే శిరోధార్యం అంటూ ఈ ప్రాంత రైతులు హైదరాబాదు బెంగళూరు నగరాలకు సిమెంటు పనుల కోసం వెళ్ళుచున్న వైనం మన కళ్ళకు కనబడుతుంది. ఇలాంటి దుర్భిక్ష పరిస్థితుల్లో రాయదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే రెండే రెండు ముఖ్యమైన జీవనాధారాలు అందులో ఒకటి వ్యవసాయానికి సాగునీరు, రెండవది యువతకు పరిశ్రమలు. వీటిని అభివృద్ధి చేస్తే తప్ప రాయదుర్గం ప్రాంతం అభివృద్ధి చెందడానికి సానుకూలతగా ఉంటుందని చాలామంది మేధావులు విశ్లేషకులు భావిస్తున్నారు. రాయదుర్గం ప్రాంతంలో వ్యవసాయమే జీవనాధారం అంటూ గ్రామీణ ప్రాంతంలో రైతులు దిక్కుతోచని స్థితిలో అయోమయంగా ఆరుగాలం శ్రమించిన పంటలు చేతికి రాకపోవడంతో వ్యవసాయ భూములను బీడు భూములుగా వదిలేసి బ్రతుకు జీవనం కోసం నగరాలకు వలసలు వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడింది. రాయదుర్గం ప్రాంతంలో ఏ గ్రామంలో చూసినా కరువు కరాల నృత్యం చేస్తూ విలయ తాండవం చేస్తుందని పాలకులు ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ సంక్షేమలనే మోట్టికాయలను చూపించి ఈ ప్రాంతంలోని యువతను రైతులను ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని చాలామంది విద్యావంతులు మేధావులు విశ్లేషకులు ఆరోపణలు చేస్తున్నారు. రాయదుర్గం ప్రాంతంలో డి హీరేహాల్ మండలంలో ఓబులాపురం ఇనుప ఖనిజాలు ఉన్నందున పరిశ్రమలు పెట్టడానికి అనువుగా ఉంటుందని, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కుదిరేముక స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు వైజాగ్ స్టీల్ ప్లాంట్ పారిశ్రామిక వేత్తలతోఒక ఒప్పందం కూడా కుదుర్చుకున్న వైనం ఉందన్నారు. అయినప్పటికీ పాలకులు ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం వల్లే మన ప్రాంతానికి పరిశ్రమలు రాలేదని యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నది. రాబోవు రోజుల్లో రాయదుర్గం భవిష్యత్ తరాలు అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా చేనేత పరిశ్రమలు మరియు స్టీల్ ప్లాంట్ పరిశ్రమలు, ఏర్పాటు చేసే దిశగా పాలకులు ప్రభుత్వం ముందుకు రావాలని స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షుడు బిఎం నాదేల్ పిలుపునిచ్చారు. ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గం లో గ్రామీణ ప్రాంతాల్లో 70 శాతం మంది రైతులు వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుచున్నారు. ఈ ప్రాంతఅనికి సాగునీరు వ్యవసాయానికి అందిస్తే రైతులు కూడా తమ భూములలో పంటలు పండించి వలసలకు శరణ్యం చెబుతారని తెలిపారు. ఈ ప్రాంతనికి సాగునీరు అందిస్తే వ్యవసాయ జీవనోపాధికే తోడ్పాటుగా ఉంటుందని పలువురు రైతులు కోరుచున్నారు. ముఖ్యంగా వ్యవసాయంతో పాటు పరిశ్రమలు ను ఏర్పాటుచేసి ప్రజల జీవన ప్రమాణాలు యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాలని ఉద్దేశంతోనే మనకున్న ఓబులాపురం మైనింగ్ వనరులను ఉపయోగించుకుని. మన రాయదుర్గాన్ని మనమే అభివృద్ధి చేసుకునేలా యువత ముందుకు రావాలని తోడ్పాటు కావాలని పిలుపునిచ్చారు. రాయదుర్గం ప్రాంతంలో ఒక పెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు అవకాశం ఉంటుందని లక్ష్యంతో స్టీల్ ప్లాంట్ కోసం యువత ప్రజలు ముందుకు రావాలని రాయదుర్గం స్టీల్ ప్లాంట్ కమిటీ అధ్యక్షుడు బిఎం నాదల్ పిలుపునిచ్చారు.



## వస్త్ర అన్నదాన కార్యక్రమం

**యాడికి, మేజర్ న్యూస్ :**

యాడికి మండల కేంద్రంలోని అశ్వత్ అమ్మ వృద్ధాశ్రమంలో శుక్రవారం చవ్వా నారాయణరెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా వారి కుమార్తెలు రెడ్డి లక్ష్మీదేవి, ఒలిపి నీలవేణి విష్ణువర్ధన్ రెడ్డి మౌనిక తన తండ్రి ఉప్పలపాడు గ్రామానికి చెందిన గోపాల్ రెడ్డి తండ్రి ఆదినారాయణ రెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు అన్నదానము, వస్త్ర దానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో ఆశ్రమంలో, కమలపాడు రోడ్ లో ఉన్న వృద్ధాశ్రమంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. చెవ్వా ట్రస్ట్ సభ్యులు గండికోట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన జిల్లా అధ్యక్షుడు టిసి వరుణ్ ఆధ్వర్యంలో మంచినీటి పంపిణీ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరం లో గత కొన్ని రోజులుగా తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. దీంతో నగరవాసులు గుక్కెడు నీటి కోసం పడరాని పాట్లు పడుతున్నారు. సమస్యను పరిష్కరించాల్సిన స్థానిక ప్రజా ప్రతినిధులు చోద్యం చూస్తూ ఉండడంతో నగర ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. నగరంలో ఎక్కడైనా నీటి సమస్య నెలకొంటే వెనువంటేనే ట్యాంకర్ల ద్వారా ఆయా కాలనీలకి జనసేన అధ్యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టిసి వరుణ్ ట్యాంకర్ల ద్వారా రక్షిత మంచి నీటిని సరఫరా చేస్తున్నారు. విషయం తెలుసుకున్న నగరంలోని అంబారపు కాలనీ వాసులు హెల్ప్ లైన్ నంబర్ ద్వారా టిసి వరుణ్ ను సంప్రదించారు. అరగంటలోనే కాలనీకి మంచినీటి ట్యాంకులను పంపి కాలనీ వాసుల దాహార్తి తీర్చడంతో స్థానిక ప్రజలు వరుణ్ చొరవను సమస్యల పరిష్కారం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని అభినందించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శులు కుమ్మర మురళి, అంజి, నాయకులు రాధాకృష్ణ, మంజు, మోహన్, విజయ రాయల్, ఉదయ్ పాల్గొన్నారు.

# రూ.1.70 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు

మొదటి పేజీ తరువాయి



సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. శ్రీరంగ కళ్యాణ నిలయం నిర్మించామని చెప్పారు. రథోత్సవం సందర్భంగా ఆలయమంటపం, మూలవిరాట్టు, ఉయ్యాల సేవ ఉత్సవమూర్తులకు రథోత్సవానికి రూ.లక్షల వ్యయంతో విశేషపూల ఆలంకరణ చేశామన్నారు. భక్తులకు, వివిధ శాఖల అధికారులకు మూడు రోజుల పాటు సమారాదన (భోజన సౌకర్యం) కల్పిస్తున్నామని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో శాశ్వత షెడ్ల ఏర్పాటు చేశామన్నారు. రూ.90 లక్షలు వ్యయంతో లక్ష్మమ్మగుడి వరకు 1.25 కి.మీ సిమెంటు రహదారి, అక్కడి నుంచి 400 మీటర్లు సులువైన మెట్లు ఏర్పాటు చేశామన్నారు. లక్ష్మమ్మ కొండ వద్ద భక్తుల వసతి కోసం భవనాలు నిర్మించామన్నారు. కొండ కింద రూ.4 లక్షల వ్యయంతో బోర్లు, కొండపై పైప్ లైన్లు ఏర్పాటు చేసి భక్తులకు తాగునీరు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. సేవే పరమావధిగా పని చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యాక్షులు ముత్యాల బాలమెహన్, ఉపాధ్యాక్షులు చల్లా క్రిష్ణ రంగయ్య, ప్రదాన కార్యదర్శి అశ్వర్థ రంగయ్య, కొశాధికారి వెంకట రంగయ్య, జాయింట్ సెక్రటరి నాగరాజయ్యతో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ గుర్తుండిపోయే వాడే వాలంటీర్

మొదటి పేజీ తరువాయి

సంక్షేమ పథకాలను పార్టీలకు,కులాలకు,మతాలకు, అతీతంగా మన జగనన్న అందిస్తుండడం మేము వారి ఇంటికి వెళ్లి అవ్వ తాతల దగ్గర మాట్లాడు తున్నప్పుడు మాకు ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమం ఉద్దేశించి 5 మంది వాలం టీర్లకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే వైవిఆర్ అభినందిస్తూ ఒక్కొక్కరికి 5000 రూపాయలు నగదును అందించారు. అనంతరం ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతూ భారత దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని సాహసం మన జగనన్న చేశాడని ఏ ఒక్క రూపాయి లంచం లేకుండా నేరుగా లబ్ధిదారులకే మన వాలంటీర్ల ద్వారా ప్రతి ఒక్క పథకాన్ని అందించిన మన జగనన్నను రాష్ట్ర ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని అందుకు మీరు కూడా సిద్ధంగా ఉండాలని ఆ యొక్క కార్యక్రమానికి హాజరైన వాలంటీర్లకు తెలియజేశారు. అనంతరం వాలంటీర్లను ప్రోత్సహించాలన్న దేశంతో నాలుగు సంవత్సరాలు నుండి యొక్క కార్యక్రమాన్ని కొనసాగిస్తూ రావడం జరుగుతుందని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా సేవ వజ్ర, సేవరత్న, సేవామిత్రా, అవార్డులు అందుకుంటున్న ప్రతి ఒక్కరిని శాలువాతో సత్కరించి సత్కరించారు. ఏది ఏమైనా రక్త సంబంధం కంటే ఏమాత్రం సంబంధం లేకుండా అందరికీ గుర్తుండిపోయే వాడే వాలంటీర్ అంటే ఎందుకంటే ఈ రాష్ట్రంలో వాలంటీర్ లేకుంటే ఏ పథకం రాకుండా చేసిన ఘనత ఒకే ఒక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2024 లో ముఖ్యమంత్రి కావాలని మనమందరం సైనికుల్లా పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, జడ్పిటిసి శోభ మధుసూదన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు, సచివాలయ పట్టణ మరియు మండల కన్వీనర్లు, అన్ని గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే టికెట్‌ను ముస్లింలకు కేటాయించండి

- ఉమ్మడి జిల్లాలో ఒక ఎంపీ రెండు ఎమ్మెల్యే స్థానాలు మైనార్టీలకు కేటాయించాల్సిందే
- అనంతపురం నగరంలో ముస్లిమ్ మైనార్టీల ఆత్మీయ సమావేశం

\- ప్రధాన పార్టీలకు మైనార్టీ సంఘాల డిమాండ్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: ముస్లిం మైనార్టీలు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో మైనార్టీలకే పార్టీ టికెట్లు కేటాయించాలని ముస్లిమ్, మైనార్టీ సంఘాలు, నూర్ బాషా దూదేకుల సంఘాల నాయకులు ప్రధాన పార్టీలను డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలోని నూర్ బాషా, దూదేకుల భవన్ నందు ముస్లిం మైనార్టీలు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలను మైనార్టీ సంఘాల నాయకులు మీడియా సమావేశంలో లేవనెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఒక ఎంపీతో పాటు రెండు ఎమ్మెల్యే స్థానాలను మైనార్టీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అందులోనూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 70వేల మందికి పైగా ముస్లింలు ఓటర్లుగా ఉన్నారన్నారు. గతంలోలాగా కాకుండా మైనార్టీ నాయకులందరూ ఏకతాటిపై కలిసి ముస్లిం అభ్యర్థిని తప్పకుండా గెలిపించుకుంటామన్నారు. ఏ పార్టీ ముస్లిమ్ మైనార్టీలకు రెండూ ఎమ్మెల్యే, ఒక ఎంపి సీటు కేటాయిస్తారో వారికే తమ సంపూర్ణ మద్దతు తెలుపతామని పేర్కొన్నారు. లేని పక్షంలో రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి జిల్లాలో ఇండిపెండెంట్గా పోటీ చేసి తమ సత్తా చూపుతామని తెలిపారు.

# 25న గ్రూప్- 2 పరీక్షలకు ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి

కేంద్రాల వద్ద మెడికల్ టీంలను ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతరం విద్యుత్ సరఫరా జరగాలన్నారు. పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలన్నారు. ఎక్కడా మాల్ ప్రాక్టీస్ జరగకుండా ఇన్విజిలేటర్స్ పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, అన్ని కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో ఫర్నిచర్, టేబుల్స్ ఏర్పాటు లాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు, మండలాల్లో తహసిల్దారులు బాధ్యతగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. మారుమూల ప్రాంతాల నుంచి పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకునేందుకోసం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం 9:30 గంటలకల్లా అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. పరీక్ష సమయం పూర్తి అయిన తర్వాతనే బయటకు పంపించాలన్నారు. సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబడవన్నారు. పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని



విధాలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఏపీపీఎస్సీ డిప్యూటీ సెక్రెటరీ (మానిటర్) డి.అపరంజని, సెక్షన్ ఆఫీసర్లు పీవీ.నవజ్యోతి, జె.యశోద, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ రెడ్డి, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్ రావు, వెప్మా పీడీ విజయలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎల్డివో ఓబులమ్మ, హార్టికల్చర్ డిడి రఘునాథ రెడ్డి, ఏపీఎంఐపి పిడి ఫిరోజ్ ఖాన్, మార్కెటింగ్ ఎడి చౌదరి, డిఈఓ వరలక్ష్మి, డీపీఓ ప్రభాకర్ రావు, సమగ్ర శిక్ష ఏపిసి వరప్రసాద్, డివిఈఓ వెంకటరమణ నాయక్, రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని కళ్యాణం

## గోవింద నామంతో మార్మోగిన విప్లమలై కొండలు

### ఆలయ కమిటి ఆధ్వర్యంలో ఎనిమిది పేద జంటలకు సామూహిక వివాహాలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మంగళ వాయిద్యాలతో వేద పండితులు వేదమంత్రోచ్చారణలతో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం కమనీయంగా జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రామ్మూర్తి స్వామీజీ ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాత సేవ నిత్యారాధన దీక్ష హెూమం నిర్వహించారు. అనంతరం 42మంది భక్తులకు 18వ దీక్ష మాల ధారణ గావించారు. అనంతరం శ్రీ లక్ష్మీ సమేత నరసింహస్వామ ఆలయం నుండి నాగుల కట్ట వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణ ఓ కట్ట వద్దకు మాలాధారణ స్వాములు తీసుకొచ్చారు. 12 గంటల నుంచి 12 గంటల 25 నిమిషాలు అభిజిత్ శుభముహూర్తమున వృషభ లగ్నం నందు శ్రీవారి కళ్యాణం పురోహితులు నిర్వహించారు. ఉచిత సామూహిక వివాహాలకు పట్టణానికి చెందిన పేరు మీ కిరీటప్ప



కుటుంబ సభ్యులు దండే విశ్వరాజు వెల్డింగ్ షాప్ సత్యనారాయణ సంతతి దబ్బడి వెంకటేశులు సురేష్ గార్మెంట్స్ మాంగళ్లాలని అందించారు. అనంతరం కళ్యాణానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జ్యోతి బాలికల భరతనాట్య నృత్య రూపకల్పం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బీటీ తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న కోశాధికారి జివిన్ నరసింహులు, ఉప కోశాధికారి ఎస్ ఆర్ ఎస్ సత్యనారాయణ, కార్యదర్శి గురు రాఘవేంద్ర ప్రసాద్, అకౌంటెంట్ వెంకటేశులు, కమిటీ సభ్యులు చిన్న తిప్పేస్వామి, గురునాథరెడ్డి, కమలాక్షుడు రామిరెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహులు, తిప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెర్లోపల్లిలో 9గడ్డివాములకు నిప్పు





డి.హీరేహాల్, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు 9మంది పెద్ద ఆంజనేయులు, గుడ్డప్ప, బి ఎర్రి స్వామి, పి సిద్ధప్ప, పి చిన్న హనుమంతు, హెచ్ హనుమంతుకు చెందిన 9 గడ్డివాములకు నిప్పు అంటించడంతో గడ్డివాములు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న మాజీ ఏపీఐఐసీ ఛైర్మన్ రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు అప్రమత్తం చేస్తూ తక్షణం ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఎక్కువ ప్రమాదం కాకుండా మండి, జయరాం రెడ్డి తక్షణమే నీటి సదుపాయం కల్పిస్తూ ఫైర్ ఆఫీసర్లకు వివరాలు తెలియజేసిన వెంటనే స్పందించి ప్రమాదాన్ని గ్రామస్తులు అందరు కలిసికట్టుతో అప్రమత్తం చేస్తూ ముందుండి ప్రమాదాన్ని అరికట్టారు. సర్పంచు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ బిసి చైతన్య సమితి నియోజవర్గం అధ్యక్షులుగా చరణ్ తేజ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బిసి చైతన్య సమితి



ఉరవకొండ నియోజకవర్గం అధ్యక్షులుగా బెలుగుప్ప గ్రామానికి చెందిన చరణ్ తేజ్‌ను నియమించినట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బిసి రమణ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం నియోజవర్గ అధ్యక్షుల చరణ్ తేజ మాట్లాడుతూ బిసిల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని, ఈ పదవి కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు.

# పాపంపేటలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూని ట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని శుక్రవారం పాపంపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిటిసి సందీప్, ఎంపీపీ వెంకటేష్, జడ్పీహెచ్ పాఠశాల హెచ్ఎం లక్ష్మీదేవి హాజరై వాలంటీర్లు ఉద్దేశించి మాట్లాడారు. ఈ ప్రాంత అభివృద్ధికి కి కృషి చేయాలని వాలంటీర్లకు సూచించారు. ప్రజలలో చైతన్యం కలిగించేలా అవగాహన కల్పించాలని, సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని, సమాజానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని వాలంటీర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ డిపార్ట్మెంట్ శ్రీరాములు నాయక్, అధ్యాపకులు సుమంగళి, షర్మిల, రామయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్కేయూ విద్యార్థుల సమస్యలపై ఐసా ధర్నా



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎస్కేయూ విద్యార్థుల సమస్యలపై ఐసా ఆధ్వర్యంలో శుక్రవారం యూనివర్సిటీ పరిపాలన భవనం వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యదర్శి రాజు నాయక్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఉన్న వసతి గృహాలు, భోజనశాలలో సమస్యలను గత మూడు సంవత్సరాల నుంచి పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నార న్నారు. విద్యార్థులపై పెద్ద ఎత్తున ఫీజులు మోపి వాటికి తగ్గట్టుగా వర్సిటీ అధికారులు చర్యలు చేపట్టడంలో విఫలం కావడం జరిగిందని, ఇప్పటికైనా ప్రస్తుత అధికారులు యూనివర్సిటీని మెరుగుపరిచి విద్యార్థులకు వసతి గృహాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనివర్సిటీ అధికారులకు విద్యార్థి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఐసా యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ, నాయకులు కృష్ణ, తిరుమలేష్, యమన్న, అనీల్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో...

### తెలంగాణ మాజీ సిఎస్ సోమేశ్ కుమార్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని తెలంగాణ మాజీ చీఫ్ సెక్రటరీ ( ఐఏఎస్) తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ సన్నిధికి చేరిన మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ ను ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. విజయ్ కుమార్, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మేళతాళాలతో ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి శ్రీవారి దర్శనం కల్పించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తి చెంత సోమేష్ కుమార్ ఆయన కుటుంబ నామ గోత్రాలపై ప్రత్యేక అర్చనలు జరిపారు. అనంతరం శ్రీవారి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. తదుపరి అర్చకులు సోమేశ్ కుమార్, ఆయన కుటుంబ సభ్యులకు స్వామి విశిష్టత, ఆలయ చరిత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## నైరుతి రెడ్డిని సన్మానించిన వైయస్సార్ నాయకులు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు పెద్ద కూతురు గుంతకల్ వైస్ చైర్మన్ నవీన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి అభిమానంతో జగనన్న మీద అభిమానంతో గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి కుమార్తె స్వయానా తనే పాటను రచించి పాటను పాడి ఆ పాటను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి అంకితం చేశారనీ, పేద ప్రజల గుండెల్లో మా జగనన్న మేము ఓటేసే గుర్తు ఫ్యాన్ ఉన్నా అంటూ మొదలెట్టి నీ వెంటే సైన్యంలా ఉంటాం మీ గెలుపే మా అందరి లక్ష్యం అంటూ రాష్ట్ర ప్రజల మనసులో ఉన్నటువం టి ఆలోచన విధానాలన్నింటినీ రాష్ట్ర ముఖ్యమంత్రి చేసినటువంటి సంక్షేమ అభివృద్ధి గురించి పాట రూపంలో ఆమె వర్ణించారన్నారు. ఈ పాట రాష్ట్ర ప్రజలను వైసిపి నాయకులను ఆకట్టుకునేలా వుననారు. బీసీలు బ్యాక్వర్డ్ కాదు బ్యాక్ బోన్ అని నిరూపించి బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన జగన్మోహన్ రెడ్డి మీద పాట రాసి పాట పాడినటు వంటి నైరుతి రెడ్డి గారిని గుంతకల్లు పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం సన్మానించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు నరసింహ నారప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధిని పాటలో పాడి ప్రజలకు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపిన తర్వాత సన్మానించడం జరిగింది. ఏది ఏమైనా మరొకసారి బీసీల కోసం మన నాయకుడు చేసిన అభివృద్ధి పనులు పాటలో పాడినందుకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బోర్ల పుల్లయ్య, ఉసేన్ పీరా, తలారి సూరి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగభూసన్ రెడ్డి పరమేశ్వర్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు మహిళలకు ఎంతోగానో ఉపయోగపడుతున్నాయి

### మహిళా అభివృద్దే ఆయన ధ్యేయం - ఎమ్మెల్యే పెద్దారెడ్డి




**యాడికి, మేజర్ న్యూస్ :** జగన్మోహన్ రెడ్డి ఏ పథకాలు ప్రవేశపెట్టిన అవి మహిళలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సంత మార్కెట్లో నాలుగో విడత వైయస్సార్ ఆసరా పథకం కార్యక్రమాన్ని ఎంపీపీ ఉమాదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆసరా సూపర్ చెక్కులను మహిళలకు అందజేశారు. అనంతరం వైయస్సార్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పాలాభిషేకం నిర్వహిం చారు. అనంతరం మహిళలు ఎంపీపీ ఉమాదేవికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ముందుగా ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఏ పథకం చేపట్టిన అది మహిళలకు ఎంతో ఉపయోగపడుతుందని ఇటు అమ్మ ఒడి ఒంటరి మహిళలకు 45 ఏళ్ల మహిళలకు డాక్రా గ్రూప్ మహిళలకు వివిధ పథకాలు ఉపయోగపడుతున్నాయని ప్రస్తుతం జగన్ గెలిపించుకుంటే మరిన్ని పథకాలు వచ్చే అవకాశం ఉన్నాయన్నారు. ఏది ఏమైనా రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు ఆయన ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నారని కొందరు గిట్టని వారు బురద చల్లే ప్రయత్నం ప్రయత్నం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఎంపీడీవో సావిత్రి, వెంకటేశ్వర్లు, ఏపీఎం చంద్ర శేఖర్, కాసా చంద్రమోహన్, సర్పంచ్ అనురాధ, అవుకు నాగరాజు, రామ్మోహన్, భోగాలగు బ్రహ్మనందరెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి తోపాటు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రతతో విద్యార్థినులకు...

## మెరుగైన ఆరోగ్యం

### డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకులంలో ప్రత్యేక వైద్య శిబిరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వ్యక్తిగత పరిశుభ్రత తోపాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే గురుకులంలో చదువుకునే విద్యార్థినులకు మెరుగైన ఆరోగ్యం సమకూరేందుకు అవకాశం ఉంటు ందని డివిజన్ మలేరియా నివారణ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, గురుకులం ఇన్చార్జ్ ప్రిన్సిపల్ సునీత తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకులంలో చదువుకునే 542 మంది విద్యార్థినులకు హెచ్. బి స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించారు. హెచ్. బి తక్కువ ఉన్న విద్యార్థులకు ఒక నెల సరిపడా మందులను ఉచితంగా అందజేశారు. విద్యార్థినులను సమావేశపరిచి వారికి ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించారు. మార్చి రెండో వారం నుంచి జరిగే పదో తరగతి వార్షిక పరీక్షలు, మార్చి ఒకటిన జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థినులకు వైద్య పరీక్షల కు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. డివిజన్ మలేరియా నియంత్రణ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ గతంలో అనంత పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య పైపులైను నిర్మాణ పనులకు రూ 5 లక్షల నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు. గురుకులానికి హాజరైన జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈ ఈ శివకుమార్ సంబంధిత నిధులను మురుగు నీటి వ్యవస్థ శాశ్వత పరిష్కారానికి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ సునీత కు తక్షణమే పారిశుద్ధం పనులు చేపట్టాలని ఈ ఈ శివకుమార్ సూచిం చారు. అదేవిధంగా పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ అక్కడున్న మురుగునీటి నిల్వలను పరిశీలించారు. ఆ ప్రాంతాల్లో దోమల నియంత్రణకు ఆయిల్ బాల్స్ వేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం. జయమ్మ, స్టాఫ్ నర్స్ బి. బ్యుల ఉదయ్ కుమారి, సచివాలయం 05 ఏఎన్ఎం లక్ష్మి, ఎం ఎల్ హెచ్ పి సులోచన, ఆరోగ్య సహాయకులు, ఆశా కార్యకర్తలు, గురుకులం బోధన సిబ్బంది, పంచా యతీ పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు. గురుకుల పాఠశాలలో దోమల వ్యాప్తి నివారణకు సాయంత్రం 7గంటలకు ఫాగింగ్ పనులు చేపట్టారు.

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నూతన కార్యాలయం ప్రారంభం... నూతన కమిటీ ఎన్నిక



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నూతన కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పయ్యావుల ప్రవీణ్, కార్యదర్శి మహమ్మద్ అయూబ్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జగదీష్, కోశాధికారి చౌడప్ప పాల్గొన్నారు. జిల్లా నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని కన్వెన్షన్ హాల్లో నియోజవర్గం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుంతకల్లు ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జిఎం రఫీ, ప్రధాన కార్యదర్శిగా గుత్తికి చెందిన సూర్య పేపర్ రిపోర్టర్ శేఖర్ గౌడ్, కోశాధికారిగా పామిడికి చెందిన అనంతభూమి రిపోర్టర్ రౌతుల నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారితో పాటు ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నియోజవర్గం అధ్యక్షుడు రఫీ తో పాటు ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్ ను జిల్లా నాయకులు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గంలోని గుంతకల్లు, గుత్తి, పామిడికి చెందిన వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పట్టణంలో విస్తృత ప్రసారం చేసిన మెట్టు గోవిందరెడ్డి

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం పట్టణంలోని వినాయక సర్కిల్ నుండి శాంతినగర్ ప్రధాన కూడలి ద్వారా కార్యకర్తలతో కలిసి రాయదుర్గం వైసీపీ ఇన్చార్జ్ మెట్టు



గోవిందరెడ్డి విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మెట్టు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ప్రతి ఒక్క సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా వాలంటీర్లు వ్యవస్థను స్థాపించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, మహిళల కు, రైతులకు, ఎన్నో సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ప్రజలను మభ్యపెట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ప్రజలకు తెలిపిన మ్యానుఫ్యాక్చర్ లో 99 శాతం సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ ప్రజలకు అందే విధంగా చర్యలు చేపట్టిన ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని రాయదుర్గం అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం 12వ వార్డ్ లో



చిన్నం గంగమ్మ బ్రెయిన్ స్ట్రోక్ తో ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆ వార్డు కౌన్సిలర్ పెద్ద వెంకటేశులు ద్వారా సమాచారం తెలుసు కున్న గుంతకల్లు నియోజక వర్గం శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి వారు చూయించుకున్న మెడికల్ బిల్స్ ను సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేయించడంతో వారికి 2లక్షల50వేల రూపాయలు చెక్కును ఆమె భర్త చిన్నం గోపాల్ కు ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా గోపాల్ ఎమ్మెల్యే వైవిఆర్కు కృతజ్ఞతలు తెలియజేశారు. కౌన్సిలర్ పెద్ద వెంకటేశులు, వార్డు ఇంచార్జ్ ఎల్లప్ప, లింగన్న, మరెన్న హాజరయ్యారు.

## హుండీల లెక్కింపు

**మొదటి పేజీ తరువాయి :** కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య కోరుతున్నట్లు తెలిపారు. గతంలో లెక్కించాల్సిన హుండీల లెక్కింపు అనివార్య కారణాలతో రెండు సార్లు వాయిదా పడిన విషయం భక్తులకు విధితమే.

## శ్రీరంగాపురంలో మొదలైన శ్రీ రంగనాథ స్వామి ఉత్సవాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్వస్తిశ్రీ శాలివాహన శకం 1945 చంద్రమనేనా శ్రీ శోభకృత్ నామ సంవత్సరం మాఘమాసం శుక్లపక్షం శుక్రవారం నుండి



శనివారం వరకు శ్రీదేవి శ్రీ భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణోత్సవం ఊరేగింపు నిర్వహించబ డును. అందులో భాగంగా శుక్రవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ తదుపరి గణపతి పుణ్య: నాంది, నవగ్రహారాధన, ధ్వజస్తంభ అభిషేకము, మంగళహారతి సాయంత్రం మూడు గంటలకు గణపతి నవగ్రహ హెూమము శ్రీదేవి శ్రీ భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి వారికి పూర్ణహుతి అన్న సంతర్పణ శ్రీ గరుడాద్రి శంకరప్ప శర్మ ఆధ్వర్యంలో నిర్వహించబడినది. శనివారం తెల్లవారుజామున 4 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణోత్సవం నిర్వహించబడునని, కావున భక్తాదులు విరివిరిగా పాల్గొవాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణ అధికారి శోభ సర్పంచ్ సాహిత్ రెడ్డి, గ్రామ ప్రజలు భక్తాదులు ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయి.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం పేరూరు పంచాయతీ పరిధిలోని పెద్దయ్య గారి కొట్టాల గ్రామానికి చెందిన బోయ రమాదేవి గత రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మరణించడం జరిగింది.



శుక్రవారం మాజీ మంత్రి పరిటాల సునీత మండల తెదేప నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి వారి పిల్లలను కుటుంబ సభ్యులను పరామర్శించి 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిం చడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి భరోసాను కల్పించారు. ఈ కార్యక్రమానికి మండల సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు ,హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుళ్లకు సన్మానం

### - ఎస్సై ఉద్యోగాలు సాధించి శిక్షణ కోసం రిలీవ్ అయిన నలుగురి కానిస్టేబుళ్లను సన్మానించిన జిల్లా ఎస్పీ..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్: జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో కానిస్టేబుళ్లుగా పని చేస్తూ ఎస్సై ఉద్యోగాలు సాధించిన నలుగురు పోలీసులు రిలీవ్ అయ్యారు. ఎస్సై శిక్షణ కోసం వెళ్తున్న వీరిని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సన్మానించారు. వీరంతా 2018 బ్యాచ్ నకు చెందిన వారు. బుక్కరాయ సముద్రం మండలం రేగడి కొత్తూరుకు చెందిన



వి.మణికంతేశ్వరరెడ్డి ప్రస్తుతం జిల్లా పోలీస్ సైబర్ విభాగంలో కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు. కర్నూలు జిల్లా రామాపురంకు చెందిన జి.సూర్య నారాయణ రెడ్డి జిల్లాలోని గుమ్మఘట్ట పోలీసు స్టేషన్లో.. పెద్దపప్పూరు మండలం యక్కలూరుకు చెందిన పి.శ్రావణి గుత్తి పోలీసు స్టేషన్లో... శింగనమల మండలం నాగులగుడ్డం తాండాకు చెందిన వెంకట లక్ష్మి అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో కానిస్టేబుల్ గా పని చేస్తున్నారు. వీరంతా ఇటీవల జరిగిన ఎస్సై ఉద్యోగాల నియామకంలో ఉద్యోగాలు సాధించారు. ఎట్క ఉద్యోగ శిక్షణ కోసం వీరంతా జిల్లాలో చేస్తున్న విధుల నుండీ రిలీవ్ అయ్యారు. వీరందర్నీ జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సన్మానం చేసి మెమొంటోలు అందజేశారు. ఎస్బీ సి.ఐ జాకీర్ హుస్సేన్, సైబర్ విభాగం సి.ఐ షేక్‌జాకీర్ లు పాల్గొన్నారు.

## బాలికల పాఠశాలలో దుండగులు దాడి

### - పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సిజి ప్రాజెక్ట్ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో గురు వారం అర్ధరాత్రి పాఠ శాలవెనుక వైపు నుండి ఇద్దరు దుండగులు పాఠశాలలోకి ప్రవేశించడం తోపాటు విద్యార్థులు రూము లోకి వెళ్లడానికి ప్రయత్నించడం తో విద్యార్థులు గమనించి కేకలు వేయడంతో దుండగులు కిటికీ అద్దాలు పగలగొట్టడం జరిగింది. దుండగులు



పారిపోయే క్రమంలో చెప్పులు వదిలి వెళ్ల డం జరిగిందన్నారు. విషయం తెలుసుకొని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఆరుద్ర శ్రీనివాస్ శుక్రవారం పాఠశాలను పరిశీలిం చి అక్కడ జరిగిన సంఘటన గురించి తెలుసుకొని వెంటనే వైస్ ప్రిన్సిపాల్ శివన్న తో కలిసి ఎస్సై ధరణి బాబుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మానిట రింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్కూల్లో సరైన వసతులు లేవని సీసీ కెమెరాలు కొన్ని పనిచేస్తున్న కొన్ని పని చేయడం లేదని, ముఖ్యంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విధుల పట్ల అలసత్వము, ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం ఇలాంటి సంఘ టనలు జరుగుతున్నా యన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్య త్తులో పునరావృతం కాకుండా ఉన్నత అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు భద్రత కల్పించాల న్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ తోపు పారేసి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## అగ్నికి ఆహుతైన డ్రిప్పులు, పైపులు

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజుగుంటపల్లి గ్రామా నికి చెందిన ఓగేటి శ్రీనివాసులకు సంబం ధించిన డ్రిప్పులు, పైపులు, స్ప్రింక్లర్లు, తెల్ల పైపులు అగ్నికి ఆహుతి అయినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. తాను సాగు చేసిన, ఆకుతోట కు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్ట డంతో పూర్తిగా అగ్నికి కాలిపోయినట్లు బాధి తుడు వాపోయాడు. దాదాపు రెండున్నర లక్ష వరకు ఖర్చు చేసి పంట చేతికి వచ్చే దశలో కాలిపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చేదని రైతు తెలి పారు. ప్రభుత్వం స్పం దించి తనకు సహాయం అందించాలని పేర్కొన్నాడు. అగ్ని కి ఆహు తి అయిన ప్రదేశాన్ని స్థానిక సర్పంచ్ చిట్వేల్ బాబా ఫక్రుద్దీన్ సందర్శించి విషయం తెలుసుకున్నాడు.



## గ్రూప్ - 2 పరీక్షలను పకడ్బందీగా చేపట్టాలి : డిఆర్ఓ

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లాలో ఈ నెల 25 న నిర్వహించే గ్రూప్ - 2 పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రూప్-2 పరీక్షల విభాగం సెక్షన్ ఆఫీసర్లు అశోక్, వెంకట రమణ లతో కలిసి పరీక్షల నిర్వహణపై రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరిటెండింట్ తదితరులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో 28 కేంద్రాలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 28 కేంద్రాలలో 8239 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తారని,395 మంది ఇన్విజెటర్లు హాజరు కానున్నారని, దీనికై 362 గదులు



ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన 11మంది జిల్లా అధికారులను రూట్ ఆఫీసర్లు గాను,28 మందిని లైజన్ ఆఫీసర్లు గాను, 28 మంది చీఫ్ సూపర్డెంట్లుగా నియమించడం జరిగిందన్నారు. పరీక్ష రోజు అభ్యర్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు ఉదయం 9:30 గంటల కల్లా వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకురావాలన్నారు. పరీక్ష సమయం పూర్తి అయిన తర్వాతనే బయటకు పంపడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతుల అభ్యర్థులకు అదనంగా సమయం ఉంటుందని తెలిపారు. ఎక్కడ కూడా చిన్న పొరపాటు జరగకుండా జాగ్రత్తగా పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని డిఆర్ఓ అధికారులను ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయాల నుంచి పరీక్ష మెటీరియల్ ఎస్కార్ట్ ద్వారా తరలింపులు, అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యే విధంగా ప్రత్యేక బస్సుల ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్ల మూసివేత చర్యలు, పరీక్షలు రాసే సమయంలో మాల్ ప్రాక్టీస్ జరగకుండా చర్యలు తీసుకోవాలని, అన్ని కేంద్రాలను పర్యవేక్షణ తనిఖీలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. పరీక్షల విధుల నిర్వణకు సంబంధించి 9014550879 , 99486 19163 సెల్ ఫోన్ నంబర్ల ద్వారా అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు.

## వైద్య వృత్తిలో విలువలు పాటించాలి..

### - విలువలతో కూడిన వైద్యమందించాలి - నాణ్యమైన వైద్యంతో ఆరోగ్యం అందించాలి

### - ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ ఎస్‌వికె ప్రసాద్ రెడ్డి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైద్య కళాశాలలోని పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసుకున్న వైద్య విద్యార్థులకు, హౌస్ సర్జన్ లకు "వైద్య వృత్తిలో విలువలు" అన్న అంశంపై ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలోని సెంట్రల్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ ఎస్ వి కే ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ ప్రసాద్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైద్య వృత్తిలో ప్రమాణాలు మరియు విలువల పైన ప్రసంగిస్తూ విలువలతో కూడిన వైద్యాన్ని మాత్రమే అందించాలని, విలువలను దిక్కరించి ఎవరైనా వైద్య వృత్తిని పాటిస్తే వారి రిజిస్ట్రేషన్ ను రద్దు చేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ కోర్సు పూర్తయిన తర్వాత తప్పనిసరిగా మెడికల్ ఎథిక్స్ సర్టిఫికెట్ను కలిగి ఉండాలని, అది వైద్య వృత్తిలో ఎలాంటి ప్రమాణాల ను పాటించి వైద్య వృత్తిని నిర్వహిస్తానని తెలియజేసే పత్రమని, అది లేని వారి రిజిస్ట్రేషన్ రద్దు చేసే అధికారం ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ కు ఉంటుందని తెలిపారు. ఎన్ని కోట్లు సంపాదించామన్నది ముఖ్యం కాదని ఎన్ని లక్షల మంది పేద ప్రజలకు నాణ్యమైన వైద్యంతో ఆరోగ్యాన్ని అందించమన్నదే లక్ష్యం కావాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ ఐదున్నర సంవత్సరాలు కష్టపడి మీరు నేర్చుకున్న వైద్య విద్యను మంచి విలువలతో సమాజంలోని రోగులకు అందించి వారికి జీవితాన్ని ప్రసాదించాలని కోరారు. హౌస్ సర్జన్ లు బాగా చదివి ఈ



సంవత్సరం జరగబోయే నీట్ పీజీ పరీక్షలలో అత్యు త్తమ ర్యాంకులను మన కళాశాలకు అందించాలని కోరుతున్నాను అన్నారు. ప్రభుత్వ సర్వజన వైద్య పర్యవేక్షకులు డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు వెంటనే సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యను అభ్యసించి అనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో వైద్య సేవలు అందించడానికి సిద్ధం కావాలని తెలిపారు. మెడికల్ కళాశాల అకడమిక్ వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా వైద్య విద్యార్థులతో మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ ఎస్‌వికే ప్రసాద్ రెడ్డి సమక్షంలో వైద్య వృత్తిలో విలువలపై ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆఫీస్ పరిపాలన విభాగపు అకడమిక్ సిబ్బంది, హౌస్ సర్జన్‌లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాతల సమస్యలు, పరిష్కార మార్గాలపై వ్యాసరచన పోటీలు

రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని స్థానిక కేటీఎస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పట్టణంలోని అన్ని కళాశాలల విద్యార్థులకు "రాయదుర్గం నియోజకవర్గం అన్నదాతల సమస్యలు - వాటి పరిష్కార మార్గాలు " అన్న అంశంపై రాయదుర్గం రైతు రక్షణ వేదిక ఆధ్వర్యంలో, కేటీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, తెలుగు లెక్చరర్లు డాక్టర్ లక్ష్మీనారాయణ, వనజ ల సహకారంతో వ్యాసరచన పోటీలు ఫైనల్స్ నిర్వహించినట్లు రాయదుర్గం రైతు రక్షణ వేదిక వ్యవస్థాపకులు, న్యాయవాది గౌని ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యాసరచన ఫైనల్స్ పోటీలు ( ఇంటర్ కాలేజ్ కాంపిటీషన్స్ )లో పాల్గొనే విద్యార్థులకు గౌని ప్రతాప రెడ్డి అవగాహన కల్పించారు. దేశానికి అన్నం పెట్టే రైతుల కష్టనష్టాల గురించి ప్రస్తుత సమాజంలోని యువతకు అవగాహన కల్పించేందుకు ఈ వక్రతపు , వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతుల గురించి ప్రజలు, విద్యార్థులు రైతుల యొక్క కష్టసుఖాలపై అవగాహన చేసుకోవాలన్నారు. ఇప్పటికే పట్టణంలోని ఆయా కళాశాలల్లో రాయదుర్గం అన్నదాతల సమస్యలు- వాటి పరిష్కార మార్గాలు అన్న అంశం పై ఆయా కళాశాలల్లో వ్యాసరచన పోటీలు నిర్వహించి ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 5 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఒకొక్క కళాశాల నుండి ఎంపికైన 5 మంది విద్యార్థులకు తిరిగి వ్యాసరచన పోటీలు ఫైనల్స్ ను శుక్రవారం నిర్వహించినట్లు తెలిపారు. ఈనెల 26న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వక్రుత్వపు పోటీలు ఫైనల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వ్యాసరచన వకృతపు పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ బహుమతి కింద రూ. 5,116, ద్వితీయ బహుమతి కింద రూ.3,116, తృతీయ బహుమతి కింద రూ.1,116ల నగదుతో పాటు మొమెంటోలను అందించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు నారాయణ, వనజ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వాలంటీర్ వ్యవస్థతోనే ప్రజలకు న్యాయం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వాలంటీర్ వ్యవస్థతోనే ప్రజలకు న్యాయం జరుగుతోందని, సచివాలయాల ద్వారా అర్హత గల వారందరూ లబ్ధి పొందుతున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని మార్కెట్ యార్డులో గ్రామ, వార్డు వాలంటీర్ల సేవలకు సేవ మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవం యొక్క వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి విచ్చేశారు. నియోజకవర్గంలో ఉత్తమ సేవలు అందించిన వాలంటీర్లకు పురస్కారాలు అందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 1,534మంది వాలంటీర్లకు రెండు కోట్ల 35 లక్షల మొత్తాన్ని వివిధ సేవలందించినందుకు గాను ప్రోత్సాహ నగదు తో పాటు అవార్డు మెడల్లను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సేవా వజ్ర విభాగం ఐదు మందికి ఒక్కొక్కరికి రూ.45,000లు చొప్పున మొత్తం 2.25 లక్షలు, సేవా రత్న విభాగంలో 26 మంది వాలంటీర్లకు ఒక్కొక్కరికి రూ.30,000ల చొప్పున మొత్తం 7.80 లక్షలు, సేవా మిత్ర విభాగంలో 1,503 మందికి గాను ఒక్కొక్కరికి రూ.15000ల చొప్పున మొత్తము రెండు కోట్ల రెండు లక్షలు నగదును వాలంటీర్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. . కరోనా వంటి కష్ట కాలములో వాలంటీర్లు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి రెండు వేల జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి, ప్రజల ముంగిటికే వాలంటీర్లతో సేవలు అందించడం నిజంగా అభినందించదగ్గ విషయమని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జగనన్న నవరత్నాలతో పాటు వివిధ పథకాల ద్వారా రెండు కోట్ల 50 లక్షల కోట్లు ద్వారా నేరుగా ప్రజలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమం సచివాలయ వ్యవస్థ తోనే సాధ్యమైంది అని తెలిపారు. ప్రతిపక్షాలు తాము అభివృద్ధి చేస్తూ ఉంటే ఓర్వలేకనే బురద చల్లడం సరైన పద్ధతి కాదని తెలిపారు. గతంలో చంద్రబాబు హయాములో కండువా కప్పుకుంటేనే పథకం పేదలకు అందిస్తామని వేధించే వారని తెలిపారు. జగనన్న ఇప్పటికీ 125 సార్లు బటన్ నొక్కి పేదలకు సాయం అందించడం ప్రజలు మరిచిపోలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు, జడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వేముల జయరాంరెడ్డి, బత్తలపల్లి ఎంపీపీ త్రివేణి, తాడిమర్రి ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఎంపీడీవోలు మమత, శివ నాగ ప్రసాద్, మని మంజరి, నాగ శేషాచలం రెడ్డి, వైస్ ఎంపీపీ పాటిల్ చిన్న కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోటిరెడ్డి బాల్రెడ్డి, సచివాలయ కన్వీనర్లు మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, మండల కన్వీనర్లు ఇందుకూరు నారాయణరెడ్డి, జయరాంరెడ్డి తోపాటు పట్టణంలోని కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు..బాబు గ్యారెంటీ

**-ఇంటింట ప్రచారంలో టిడిపి నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్** యువత భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ అని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య, పట్టణ అధ్యక్షుడు పరిశేసు ధాకర్లు పేర్కొన్నారు. పట్టణంలోని 9వ వార్డులో గల చిన్నూరులో పట్టణ ప్రచార కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు ప్రకటించిన మినిమ్యానిపేస్టోను ప్రజలకు వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ధరలు నిలకడగా ఉండేవని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వంలో అన్ని ధరలు అకాశాన్ని అంటాయన్నారు. సామాన్యులు ఎవరూ కడుపునిండా భోజనం చేయలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారన్నారు. ధరలను నియం తించలేని అసమర ప్రభుత్వంగా ఈ ప్రభుత్వం పేరు తెచ్చుకుందన్నారు. రానున్న ఎన్నికలలో టీడీపీకి మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మ ఎన్సిపల్ చైర్మన్ బీరేగోపాలక్రిష్ణ, నాయకులు భీమనేని ప్రసాదానాయుడు, శీలామూరి బి రాళ్లపల్లిషరీప్, అంబటిసనత్ కుమార్, మారుతీస్వామి, మాధవరెడ్డి, కరెంటు ఆది, కేతినేని రాజ,నాగేంద్ర, వీర, వాసుదేవ, బాబాఫకృద్దీన్, తెలుగు మహిళలుబాను, వసం తలక్ష్మి, ఇందిరా పాల్గొన్నారు.

# అరాచకానికి ముగింపు పలుకుతా!!

**-బెదిరిస్తే బెదిరిపోయే రోజులు పోయాయి**

**-ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తీవ్ర వ్యాఖ్యలు**

**-17వ వార్డులో వైసిపి నుంచి టిడిపిలోకి భారీగా చేరికలు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** గతంలో ధర్మవరంలో అరాచకాలు అన్ని ప్రత్యక్షంగా కనిపించేవని.. కానీ ఇప్పుడు ఎమ్మెల్యే కేతిరెడ్డి హయాంలో హైటెక్ పద్ధతిలో అరాచకాలు సాగుతున్నాయని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలో 17వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ బండి నారాయణస్వామి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన శీరిపి నారాయణస్వామి, రాముతో పాటు 50 కుటుంబాలు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన అందరికీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ చాలామంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు టీడీపీ లోకి వస్తుంటే బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలోకి వచ్చే ప్రతి ఒకరికి కొండ లాంటి అండగా నేను ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటి పట్టాలు, సబ్సిడీలు అలాగే ఎవరైనా కార్మికులు గాయపడితే ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా చికిత్సలు అందేలా చూస్తామన్నారు. మరోవైపు మహిళలకు స్టిచ్చింగ్ యూనిట్లు కూడా తీసుకుని వచ్చి వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. ఇంకా పార్టీలోకి ఎవరైనా రావాలనుకుంటే కచ్చితంగా వారికి తాము అండగా ఉంటామని ధైర్యంగా పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు.

**పార్టీలోకి భారీగా చేరికలు:** 17వ వార్డుకు చెందిన కలి, కార్తీక్, అస్లాం, గణేష్, ఓం రాజు, సాయి, యుగంధర్, ఓబిలేస్, ఆంజనేయులు, నరసింహులు, డి.శ్రీనివాసులు, డి.ధనుష్, ఆచారి సూరి, కాసిం, ప్రసాద్, బద్రి, రవి, గుర్రం ఆది, మున్నా, శ్రీనివాసులు, రమేష్, సుబ్రహ్మణ్యం, రమణ, బాషా, ఏడుకొండలు, రమేష్, వెంకటేష్, ఆదినారాయణ బన్నీ వివేక్ లతో కలిసి మొత్తం 50 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య, పరిచే సుధాకర్, బిబి, నాగూర్ హుస్సేన్, కొత్తపేట ఆది, చిగిచెర్ల రాఘవరెడ్డి, గరుగు వెంగప్పా, తలారి చంద్రమోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎంసీపల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ



**రామగిరి మేజర్ న్యూస్:** బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం రామగిరి మండలంలోని ఎంసీ పల్లి పంచాయతీలోని తిమ్మాపురం గ్రామంలో మాజీ మంత్రి పరిటాల సునీత ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నారాయణ చౌదరి నాయకత్వంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ప్రతి ఇంటి ఇంటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ పథకాలను వివరిస్తూ మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావడానికి అలాగే చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేసుకుంటేనే మన రాష్ట్రం బాగుపడుతుంది అని అలాగే రాప్తాడు నియోజకవర్గం లో పరిటాల సునీతమ్మ ఎమ్మెల్యే అవుతారని ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని గెలిపించడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, హిందూపురం పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తదితరులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ‘జల’ సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** జల జీవన్ మిషన్ ద్వారా గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా చేయడానికి జల సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ ధనుంజయ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన సోమందేపల్లి లోని వెలుగు కార్యాలయంలో గ్రామైక్య సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి జల జీవన్ పథకం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇవ్వడానికి వెంటనే జల జీవన్ పథకం ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓ ఆర్డీ నాగరాజు రావు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ నాగేంద్ర, ఏపిఎం రామాంజినేయులు పాల్గొన్నారు.

## కొల్లాపురమ్మను దర్శించుకున్న సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సోమందేపల్లి మండలం మాగే చెరువు గ్రామం నందు కొల్లాపురమ్మ స్వామి జాతర సందర్భంగా ఆలయంలో ప్రత్యేకమైన పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసింహ, శ్రీరాం యాదవ్, వెంకటేశ్వర్లు, త్రివేంద్ర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పౌర్ణమి గరుడ సేవ

**– ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శనివారం పౌర్ణమి గరుడ సేవను సాయంత్రం 6గంటల నుండి వైభవంగా ధర్మవరం పురవీధుల గుండా బ్రహ్మోత్సవాన్ని నిర్వహిస్తున్న ట్లు ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మాఘమాసం పౌర్ణమి సందర్భంగా ఈ పౌర్ణమి గరుడ సేవను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి గరుడ సేవకు ఉభయ దాతలుగా గ్రామ పురోహితులు సరస దత్తమూర్తి, సౌందర్యలహరి, కుమారుడు కాశీ విశ్వనాథ శర్మాలు వ్యవహరిస్తారని తెలిపారు. గరుడ సేవను ప్రతినెల దాతల సహాయ సహకారములు తో నిర్వహిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. పౌర్ణమి గరుడసేవ పూజలను సాంప్రదాయ పద్ధతిలో అర్చకులు కోనేరా చార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్లు నిర్వహిస్తారని తెలిపారు. వివిధ పూలమాలలతో గరుడ సేవకు ప్రత్యేక అలంకరణ ఉంటుందని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని పౌర్ణమి గరుడ సేవను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుండా చౌడయ్య, ఆలయ పాలక సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే తనయుడు కిషన్ రెడ్డి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తంగేడుకుంట గ్రామంలో తిప్పన్న ప్రమాదవ శాత్తు కింద పడడంతో వెన్ను ఎముకకు దెబ్బ తగిలి అనారోగ్య సమస్యతో ఇంట్లోనే ఉన్నాడు. ఈ విషయం స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి తనయుడు, దుద్దుకుంట కిషన్ రెడ్డి శుక్రవారం ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. వచ్చే రోజులలో సైతం సహాయ సహకారాలు అందిస్తామని ధైర్యంగా ఉండాలని ఆయనకు భరోక్ష కల్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజు నాయుడు, ఎంపీపీ పర్వీన్ షామీర్ భాష, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, ఎంపీటీసీ రమణయ్య, అగ్రిబోర్డ్ చైర్మన్ లక్ష్మిరెడ్డి, జేసీసీ కన్వీనర్ ఆనంద్ రెడ్డి స్థానిక వైసిపి నాయకులు మధు, అంజి ఉన్నారు.

## ఇంటింటా కందికుంట యశోదా దేవి ప్రచారం



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ గెలిపించాలని కోరుతూ శుక్రవారం రెండవ రోజు కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి కందికుంట యశోద దేవి కదిరి పట్టణంలో 19 వార్డు లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కందికుంట యశోద దేవి ఇంటింటికి వెళ్లి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకట ప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. 20 సంవత్సరాలుగా ప్రజాసేవలో కందికుంట వెంకట ప్రసాద్ ఉన్నారని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింతగా అండగా ఉండడంతోపాటు ప్రజల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తారని పేర్కొన్నారు. కందికుంట యశోద దేవి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తుండగా ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుంది. కార్యక్రమంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలో ప్రకటిం చిన ఆరు హామీలను ప్రజలకు వివరిస్తూ కందికుంట యశో దాదేవి ప్రచారాన్ని కొనసాగించారు. వారి వెంట మహిళా నాయకు రాలు పర్వీన్ భాను, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, పార్టీ నాయకులు ఉన్నారు.

## ఘనంగా గ్రామ దేవతలకు గంగాభిషేకం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని వున్నటువంటి నడివీది గంగమ్మ, నాగుల కట్ట వద్ద వున్నటువంటి సత్యమ్మ , సత్యమ్మ బజారు లో వున్నటువంటి సత్యమ్మ లకు 101 బిందె గంగాభిషేకం గ్రామ పెద్దలు నిర్వహిం చారు. ఈ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనీ ఈ కార్యక్ర మమును విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ పెద్దలు పి.ప్రభాకరరెడ్డి, కే.నాగేష్ , గందోడి నాగరాజు, పి.నరసింహబాబు, నరసయ్య, ఎ .అంజి, ఈ.రమణ, ఎ. నరేష్ బాబు, అస్ ఎస్.అరవింద్, యు.సతీష్, అజయ్, టి. గణేష్ , వేములపల్లి శీన, వేములపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

## అక్కదేవతల తిరుణాల మహోత్సవం

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రెడ్డిపల్లి గ్రామ సమీపాన ఉన్న అక్కదేవతల ఆలయంలో గత రెండు రోజులుగా తిరుణాల మహో త్సవం కొనసాగు తోంది. శుక్రవారం అక్కదేవతల విలువ గంప కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. రాత్రి భజన కార్యక్రమా లు తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించినట్లు పూజారి నాగేంద్ర తెలిపారు. ఈ వారం మాఘ పౌర్ణమిని పురసించుకొని అమ్మవార్లకూ కుంకు మార్చన, పూల గంప ఉత్సవం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. భక్తులు తిరణాల ఉత్సవంలో పాల్గొ నాలని కోరారు. కార్యక్రమంలో నిర్వా హకులు టి.నా రాయణ, శంకర, కార్తీక్, సాయి, పిఎస్ నవీన్, కుమార్, గౌరీ, ప్రసూన, యసిక, ఇంద్ర ప్రియదర్శిని, విక్రమాదిత్య తదితరులు పాల్గొన్నారు.

## గడ్డివామి దగ్ధం..రూ. 20 వేలు ఆస్తి నష్టం

అమడగూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని సాయిబాబా గుడి కాల నీలో నివాసం ఉంటు న్న ధర్మవరం వెంకట రమణ అనే రైతు కు చెందిన వేరుశనగ వామికి గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో దాదాపు రూ.30 వేలు విలువ చేసే మూడు ట్రాక్టర్లు వేరుశనగ కట్టి పూర్తిగా కాలి బూడిదైందని రైతు వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన ఆర్థిక సహాయం అందజేయాలని రైతు ప్రభుత్వానికి విన్నవిం చుకున్నారు .

## రా.. కదలిరా... ఎన్నికల ప్రచారం

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మహమ్మదాబాద్ పంచాయతీలోని తిమిరికుంట్లపల్లి, సంగీతంపల్లి, పట్ర వాండ్లపల్లి గ్రామాల్లో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నేడు శనివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిం చనున్నట్లు తెలుగు దేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్ర మానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహి ళలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయవల సిందిగా కోరారు.

# శిథిలావస్థకు చేరిన ఓవర్ హెడ్ ట్యాంక్.!

**– ఎప్పుడు కూలిపోతుందోనంటూ స్థానికుల ఆందోళన**



**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన గాండ్లపెంటలో ప్రస్తు తం 6000 జనాభా నివాసముంటున్నారు. గ్రామం మొత్తానికి పంచాయతీ సురక్ష నీటి పథకం ద్వారా నీటి సరఫరా కోసం 128 సంవత్సరాల క్రితం నిర్మించిన రాతి కట్టడం కలిగిన 2000 లీటర్ల ఓవర్ హెడ్ ట్యాంక్‌ను వాడుతున్నారు. ప్రస్తుతం ఓవర్ హెడ్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకోవ డంతో పాటు, పెచ్చు లూడుపోవడం, నీరు లీకేజ్ అవుతుందని గ్రామస్తులు వాపోతున్నారు. కాలాను గుణంగా ట్యాంక్ దగ్గరగా గృహాలు నిర్మించుకొని కాపురాలు చేస్తుండగా, ఈ ట్యాంక్ ఎప్పుడు కూలుతుందోనని నివాస ప్రజలు క్షణ క్షణం భయం భయంగా జీవించాల్సి వస్తుంది. సంబంధిత గ్రామ పంచాయ తీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రస్తుతం ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకును పరిశీలించి గాండ్లపెంట ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రత్యా మ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేస్తున్నారు. ట్యాంకు ఎప్పుడు కూలుతుందో తెలియదని , ఎటు వంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని మండల కేంద్రంలో ఉన్న ప్రజలు సంబంధిత అధికారులకు వేడుకుంటున్నారు.

**కొత్త ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని దానం చేస్తాం**

గ్రామపంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికా రులు ప్రస్తుతం ఉన్న గ్రామ జనాభా దామా షా ప్రకారం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం చేప డితే తాము భూమి దానంగా గ్రామ పంచాయతీకి ఇస్తా మని గాండ్లపెంట గ్రామానికి చెందిన కట్టుబడి మొహమ్మద్ ముస్తఫా, ఫక్రుద్దీన్, శామీర్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న పురాతన ట్యాంకు తమ దుకాణాలకు, కాపురాలు ఉన్న ఇండ్లకు ఐదు అడుగుల దూరంలో ఉండి శిథిలావస్థకు చేరుకుందన్నారు. ట్యాంకు ఎప్పుడు కూలుతుందో అని భయం భయంగా జీవించాల్సి వస్తుందని, సత్వరం అధికారులు చర్యలు తీసుకోవాలని, వారి ఆదేశానుసారం ట్యాంక్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని తామే ప్రభుత్వ నియమ నిబంధ నల ప్రకారం రాసిస్తామన్నారు.

# ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన, అమ్మిన లేక కొనుగోలు చేసిన చట్టపరమైన చర్యలు ఉంటాయని పుట్టపర్తి తాసిల్దార్ వేణుగోపాల్ హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతంపై చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గత కొంతకాలం నుండి పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ భూములను అమ్మకాలు– కొనుగోలు చేస్తున్నారని, కప్పల బండ పొలంలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో ఆక్రమిత ప్రభుత్వ భూములలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ సిబ్బందితో వెళ్లి ఇటీవల పరిశీలించి, జెసి కార్యాలయం పక్కన ఉన్న సర్వేనెంబర్ 275, లో విస్తీర్ణం 7.89 ఎకరాలు 308లో విస్తీర్ణం 13.53 తదితర సర్వే నెంబర్లలో సంబంధిత భూమిని కొంతమంది క్రయ విక్రయాలు చేస్తూ అక్రమ నిర్మాణాలను చేపట్టడం వలన వాటిని అడ్డుకున్నామన్నారు. కొనుగోలు చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టిన వ్యక్తులకు ఆ నిర్మాణాలను ఆపివేయాలని తెలపడం జరిగిందన్నారు. ఎవరైనా ప్రభుత్వ భూములను క్రయవిక్రయాలు చేసి ఉంటే నేటి నుండి వాటిని నిలుపుదల చేయాలని లేకుంటే వారే నష్టపోతారని హెచ్చరించారు. గతంలో కొంతమంది ప్రభుత్వ భూములను సైతం అమ్ముకున్నారని, కొంతమంది తప్పుడు దృవపత్రాలను సృష్టించి అమాయక ప్రజలను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి రావడంతో వాటన్నింటినీ విచారించి అర్హులకు న్యాయం చేయాలనే దృక్పథంతో ఆ సర్వే నెంబర్‌లో ఉన్న భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకొని అనంతరం అర్హులైన లబ్ధిదారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటామని, కొనుగోలు చేసిన వారు ఎలా కొనుగోలు చేశారో పరిశీలిస్తామని, ప్రభుత్వ భూమి అమ్మిన వారిపై మరియు కొన్న వారిపై చర్యలు ఉంటాయని, ప్రభుత్వ భూమి చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. రెండు సర్వే నెంబర్లలో మొత్తం భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని త్వరలో హద్దురాల్లు ఏర్పాటు చేసి అందులోకి ఎవరూ ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం.!

**– రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి**



మడకశిర మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెదేప రాష్ట్ర ఉపాధ్యక్షులు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి. ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నాయకులతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ బాబు సూపర్ సిక్స్ క్యాలెండరు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో, సంక్షేమం రెండింటిలో ముందుకు వెళ్లాలంటే ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు, మినిమ్యానిపోస్ట్ ద్వారా సూపర్ 6 పథకా లనుప్రకటించడం జరిగిందని రాష్ట్ర అభివృద్ధి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని ఆయన తెలిపారు, చంద్ర బాబు నాయుడు తోనే మన రాష్ట్రంలో అధివృధి, సంక్షేమం రెండూ అమలు అవుతాయని ఆయన తెలిపారు,, కకాబట్టీ మనం అందరం కలిసి, రాబోయే 150 రోజులు పార్టీ కోసం కష్టపడి చంద్ర బాబు నాయు డుని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనవుందని ఆయన తెలిపారు, ఈవిషయాలను ప్రజలకు చేరవేసేందుకే కార్యక్రమ ముఖ్య ఉదేశ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల కన్వీనర్లు లక్ష్మీనారాయణ. మనోహర్. , జిల్లా అధ్యక్షుడు ఎస్సీ సెల్ మంజునాథ్,ఐ టి డి పి తాలూకా అధ్యక్షుడు కాంతరాజు, జిల్లా నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు రామాంజనేయులు , డాక్టర్ కృష్ణమూర్తి , సోషల్ మీడియా కన్వీనర్ బేగార్లపల్లి రవి పాల్గొన్నారు .

# మార్చి 23 నుండి లక్ష్మీ నరసింహస్వామి జాతర మహోత్సవం



రొళ్ల, మేజర్ న్యూస్ :రొళ్ల లక్ష్మీ నరసింహస్వామి వారి జాతర మహోత్సవం మార్చి 23 శనివారం నుండి ఏప్రిల్ 4 న సోమవారం వరకు జరుగు బ్రహ్మోత్సవంలో భాగంగా జాతర ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.23 న అంకురార్పణ, 24 న లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం, 25న బ్రహ్మోత్సవం, 26న వసంతోత్సవం, సాయంత్రం కొండపై జ్యోతి దర్శనం, 27న గరుడోత్సవం, 28న పల్లకి ఉత్సవాలు, 29న దేవత కీర్తనలు, 30న భూతన సేవ,తల నీలాలు సమర్పించుట, 31న 101 ఎడే, మొక్కుల ఉత్సవం, ఏప్రిల్ 1న మహా మంగళరాతి, ప్రసాద వినియోగం నిత్యం అన్న దాన కార్యక్రమం ఉంటుందన్నారు.భక్తులు ఉత్సవ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించి మొక్కులు తీర్చుకోవాలన్నారు.

# దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి..

**– వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకి వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం దరఖాస్తుల డిస్పోజల్, ఏఎంఎఫ్, పోలింగ్ సిబ్బంది, ఎలెక్షన్ , ఈఆర్ సంబంధిత అధికారుల ఖాళీలు, కౌంటింగ్ కేంద్రాలు , స్ట్రాంగ్ రూమ్‌లు, ఫిర్యాదులు , ప్రతికూల వార్తలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫామ్- 6,7,8 దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఫామ్- 6, 8 క్లెయిమ్స్ కి సంబంధించి నిర్ణీత గడువులో ఉన్నాయని, గడవు దాటిన తర్వాత వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఫామ్- 7 దరఖాస్తుల పరిష్కారానికి అనుమతి కోసం సీఈఓకి పంపించడం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని పోలింగ్ స్టేషన్లలో అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతపురం నగరంలోని జేఎన్టీయూలో కౌంటింగ్ కేంద్రాలు %ఇ% స్ట్రాంగ్ రూమ్‌లను ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎన్నికల విధుల కోసం పిఓలకు సంబంధించి ఆన్లైన్లో డేటా ఎంట్రీ చేయడం జరిగిందన్నారు. ఇతర ఎన్నికల అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఆర్ఓ, ఈఆర్ఓలకు సంబంధించి ఎలాంటి ఖాళీలు లేవన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ వి.శ్రీనివాసులు రెడ్డి, ఈఆర్ఓ శిరీష, డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్, సిపిఓ అశోక్ కుమార్ రెడ్డి, డిఐఓ రవిశంకర్, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ రవికుమార్, ఎలక్షన్ సెల్ సీనియర్ అసిస్టెంట్ శ్యాముల్, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఆందోళన వద్దు.. టిడిపి అభ్యర్థిగా నేనే..

**– ముస్లిం, రెడ్డి సామాజిక వర్గాలు ఆదరిస్తున్నారు – ఎన్నికల్లో గెలవబోతున్నాం**

**– కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటా – టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**



**నల్ల చెరువు, మేజర్ న్యూస్:** ఆందోళన, అపోహలు వద్దు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నేనే బరిలో ఉంటానని టిడిపి నియోజవర్గ ఇంచార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని గోరంట్ల వారి పల్లికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీలోకి చేరారు పార్టీలో చేరిన వారందరికీ కందికుంట కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు ఎన్నికలలో ఓటమి చెందామని ఈ ఎన్నికల్లో గెలవబోతు న్నామని ధీమా వ్యక్తం చేశారు. వ్యతిరేకించిన వర్గాలే తమ గెలుపుకు దోహాద పడతారన్నారు. ముస్లిం, రెడ్డి సామాజిక వర్గాలు ఆదరిస్తున్నారని తన గెలుపులో వారు కీలక పాత్ర పోషిస్తారు అన్నారు. కార్యకర్తలు త్యాగాలు మరవలేనివని వారు కష్టపడుతు న్న తీరే తనను నడిపిస్తున్నాయన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో అధికా రంలోకి వచ్చిన వైకాపా గత సార్వత్రిక ఎన్నిక లలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మరోసారి మోసం చేయడానికి సిద్ధం సభలు ఏర్పాటు చేసి చంద్రబాబుపై పసలేని ఆరోపణలు చేస్తు న్నారని విమర్శలు గుప్పించారు. నల్లచెరువు మండలంలో బోర్లలో పుష్కలంగా నీరు వస్తున్నాదంటే టిడిపి ప్రభుత్వ ఘనత అని తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు కు నీరు తరలించే క్రమం లో ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నా రని విమర్శించారు. పుంగనూరుకు నీరు తరలించక పోవడం తప్పేం కాదని అయితే ఈ ప్రాంతానికి నీరు అందించిన తర్వాతే తీసుకువెళ్లాలని హెచ్చరించారు. ప్రభు త్వం వారంలోగా చర్య లు తీసుకోకుంటే ప్రతిపక్ష పార్టీగా తమ చర్యలు ఉంటాయని గుర్తు చేశారు. త్వరలో జరిగే ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపుని చ్చారు. అంతకు ముందు మాట్లాడిన టిడిపి నాయకులు వైకాపా సర్కారుపై దుమ్మెత్తి పోశారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఎందుకు నిర్వర్తించలేదో తెలపాలని డిమాండ్ చేశారు. అన్ని వర్గాల ప్రజలు మోస పోయారని వచ్చే ఎన్నికల్లో జగన్ చిత్తుచిత్తుగా ఓడిస్తారని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ మాబుసాబ్, మాజీ కన్వీనర్ దాదెం శివారెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఎద్దుల అంజనప్ప, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అశ్వర్థ నాయు డు, రాజారెడ్డి, రఘు, మహేశ్వర్ రెడ్డి, ఈశ్వ రయ్య, బాబు, మాజీ ఎంపీటీసీ మహబూబ్ బాషా, యువ నాయకులు సతీష్ చౌదరి, గుత్తా ప్రసాద్, బావాజీ, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలనే ప్రభుత్వ ధ్యేయం



శింగనమల మేజర్ న్యూస్ : గ్రామాల అభివృద్ధితోపాటు సుపరిపాలన ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని వైసిపి సింగనమల నియోజకవర్గం సమన్వ యకర్త ఎం. వీరాంజ నేయులు అన్నారు. శింగనమల మండల పరిధిలోని శివపురం, సి.బండమీదపల్లి, పోతురాజు కాలువ గ్రామాలలో ఆయన పర్యటించారు. గ్రామాల్లోని వైఎస్ఆర్సీపీ నాయకుల ఇళ్లకు వెళ్లి వారిని పలకరిస్తూ, ముఖ్య మంత్రి జగనన్న దీవెనలతో నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారని మీ అందరి దీవెనలతో గెలిపించాలని కోరారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. జగనన్న అధికారంలోకి వచ్చినప్ప టి నుంచి సంక్షేమం, అభివృద్ధి గత టిడిపి పాలన కంటే మెరుగుగా సాగుతుందన్నారు. సంక్షేమ పాలనను చూసి ప్రతిపక్షాలు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలని మోసం చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ప్రజలు జగనన్న సంక్షేమ పాలనతో చాలా సంతోషంగా ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికలలో ఓటమి భయంతో ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లుతూ మోసపూరిత హామీలతో ప్రజలని మోసం చేస్తున్నారని అలాంటి మాయమాటలు నమ్మి ప్రజలు ఓటు వేసే పరిస్థితుల్లో లేరన్నారు. జగనన్న పాలన మరోసారి రావాలని ప్రజలు కోరుకుంటున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఎస్సీ ఎస్టీ నాయకులు వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అదనపు ఎస్పీకి ఘన సన్మానం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జడ్పీ జిల్లా పరిషత్ హాలులో రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త షేక్ రియాజ్ ఆధ్వర్యంలో ముస్లిం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ప్రజా సంఘాలు ఏర్పాటు చేసిన వేదికలో అడిషనల్ ఎస్పీ హనుమంతు విజయవాడకు బదిలీ అయిన సందర్భంగా ముస్లిం ప్రజా సంఘాల నాయకులు అడిషనల్ ఎస్పీ హనుమంతు కు ఘనంగా సన్మానం చేశారు. ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీరాములు, ఐఎంఎం ఆర్గనైజేషన్ వ్యవస్థకు అధ్యక్షుడు మహబూబ్ బాషా తదితరులు నాయకులు మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఈయన జీవిత చరిత్ర గురించి ప్రతి ఒక్కరికి ఒక మంచి మార్గం చూపించే విధంగా ఉన్నది. ఒక సామాన్య వ్యక్తి పట్టుదలతో పని ఏదైనా సాధించాలనుకుంటే ఇలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవచ్చు అని తెలిపారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మన కాళ్ళ మీద మనం నిలబడే విధముగా నడుచుకోవాలి. ప్రతి ఒక్కరికి మంచి సందేశం ఇచ్చే విధంగా ఈయన మాటల్లో కనబడుతుంది. అనంతపురం నగరంలో ఉద్యోగం చేయడం కూడా నగరవాసులు చేసుకున్నఅదృష్టం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ శాలువా పూలమాలతో ఘనంగా ఆయనకు సన్మానం చేశారు.



# నేడు రంగనాథ స్వామి రథోత్సవం



గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడు గ్రామంలో ఉన్న శ్రీ బొలికొండ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం వైభవంగా స్వామివారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ ప్రత్యేక అధికారి డి. పాండురంగారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి వి. దేవదాసు తెలిపారు. శనివారం వేకువజామున శ్రీదేవి, భూదేవితో రంగనాథునికి కళ్యాణం కమనీయంగా జరగనున్నట్లు చెప్పారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులను ఊరేగిస్తామని తెలిపారు. కళ్యాణం రథోత్సవం తిలకించడానికి వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ సందర్భంగా పెద్దవడుగూరు మండలం కిష్టిపాడుకు చెందిన పి కొండయ్య చౌదరి అనే భక్తుడు స్వామి చిత్రాలతో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ రథసారథి సీఎం జగన్మోహన్ రెడ్డి

**- వాలంటీర్లే స్టార్ క్యాంపెనర్లు**
**-వాలంటీర్ల వందనం కార్యక్రమంలో**
**వైసిపి కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్**



**కదిరి , మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారం లోకి వచ్చాక.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ విప్లవం సృష్టించారని, సంక్షేమానికి ప్రజల అభివృద్ధికి ముఖ్య మంత్రి రథసారథి అని వైసిపి కదిరి సమన్వ యకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్ కొనియాడారు. శుక్రవారం పట్టణంలోని షాలిమార్ ఫంక్షన్ హాల్ నందు మున్సి పల్ చైర్ పర్సన్ నజీమున్నిషా సాదిక్ అధ్యక్షతన నిర్వ హించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమన్వ యకర్త బిఎస్ మక్బూ ల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ, సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి, పరికి సాధిక్ హాజరయ్యారు. అనంతరం సమన్వ యకర్త బిఎస్ మక్బూ ల్ అహ్మద్ మాట్లాడు తూ పేద కుటుంబాలు అభివృద్ధి చెందాలని.. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందాలన్న లక్ష్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ వ్యవస్థ తీసుకు వచ్చారని తెలిపారు. మరో నెల రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయని వచ్చే ఎన్నికల్లో వాలం టీర్లు ప్రచారకర్త లుగా వ్యవహరించి, వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి అధికారం లోకి తెచ్చు కోవడానికి వాలంటీర్లు చేయాలన్నారు. వైఎస్ ఆర్సిపి పార్టీ కుటుంబంలోని సభ్యు లుగా ఉన్న వాలంటీర్లు.. రాబోయే కాలంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దని తెలియజేశారు. చంద్రబాబు నాయు డుకి వయసు మీద పడిందని ఆయనకి విశ్రాంతి అవసరమని.. నారా భువనేశ్వరి కోరిక కూడా అదే అని దానిని తీర్చడానికి కృషి చేయాలని కోరా రు. అనంతరం 411 మందికి పురస్కారా లను అందజేసి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు షబ్బీర్, సి ఏ ఇస్మాయిల్, కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# సమాన వాటా కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

**-ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సంక్షేమ రంగాలలో సమాన వాటా కోసం మాదిగలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని ఉపాధ్యాయ భవనములో ఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉసురుపాటి బ్రహ్మయ్య హాజరై మాట్లాడుతూ మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణతోపాటు విద్య ఉద్యోగ ఉపాధి సంక్షేమ రాజకీయ రంగాలలో మాదిగల సమగ్ర అభివృద్ధి వైపు నడవాలంటే మాదిగలుగా మన ఉనికిని మనం చాటుకోవాలంటే మరో ప్రజాస్వామికమైన ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగలకు రాజకీయ ప్రాధాన్యతను సాధించుకోవడమే కాక మాదిగ జాతి సమగ్ర అభివృద్ధి కొరకు మాదిగ రాజకీయ పెద్దలను మేధావులను బ్యూరోక్రాట్లను ఒకే వేదిక మీదకు తీసుకొచ్చేందుకు మాదిగలుగా కృషి చేస్తూ మాదిగలను మరో పోరాటాని సిద్ధం కావాలని అన్నగారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ డా. చిన్నోళ్ల తిరుపాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ అనంతపురం జిల్లా కన్వీనర్ మెచ్చిరి జయప్రకాశ్ మాదిగ,కో కన్వీనర్ సాకే గురుమూర్తి మాదిగసింగనమల పాండు,కూడేరు లక్ష్మణ్,మండల పకీరప్ప మాదిగ, కిరణ్ మాదిగ ,కళ్యాణదుర్గం పట్టణ సీనియర్ నాయకులు పిఎస్ చాంద్బాషా. కళ్యాణదుర్గం తాలూకా కన్వీనర్లు అనంపల్లి రామన్న. యాటకల్లు రామమూర్తి. కృష్ణాపురం బాబు పిల్లలపల్లి అనిల్ కుమార్ . శెట్టురు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెట్టి. తిప్పేస్వామి. కృష్ణాపురం మారుతి. బైరసముద్రం బాబు. బైరసముద్రం శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 28న చలో ఢిల్లీ జయప్రదం చేయండి

**- ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పోతులయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహా**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో మోడీ ప్రభుత్వం పై అన్ని విశ్వవిద్యాలయాల్లో ఓటింగ్ నిర్వహించగా మోడీ ప్రభుత్వానికి 91 శాతము విద్యార్థులు, యువకులు తిరస్కరించడం జరిగిందని, సమస్యల పరిష్కారానికై ఫిబ్రవరి 28న చలో ఢిల్లీని జయప్రదం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. అనంతరం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో యంగ్ ఇండియా పేరుతో నిర్వహిస్తున్న చలో ఢిల్లీ పోస్టర్లను నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పోతులయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహా మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన పూర్తి అవుతున్న కూడా విద్య అండ్ యువత అదే మోడీ ప్రభుత్వం గారికి వదిలేసిందని మండిపడ్డారు. ఈ నిరంకుశ పాలను వ్యతిరేకిస్తూ పది సంవత్సరముల్లో విద్య నిరుద్యోగ సమస్యలపై యంగ్ ఇండియా అనే పేరుతో దాదాపుగా మూడు నెలల నుండి అన్ని విద్యార్థి సంఘాలతో కలుపుకొని విద్యార్థులలో చైతన్యం రావాలని చెప్పి మోడీ ప్రభుత్వం విద్యార్థులకు నిరుద్యోగులకు మోసం చేసిందని మండిపడ్డారు. అదేవిధంగా నెప్పు 2020 విద్యా లోన్ ఆధారిత విధానాన్ని రద్దు చేయాలని యూనివర్సిటీలో కళాశాలలో మతపరమైన లింగవరం పరమైన దాడులను అరికట్టాలని, నాలుగు సంవత్సరాల డిగ్రీని రద్దుచేసి మూడు సంవత్సరాల డిగ్రీగా కొనసాగించాలని, ఉపాధి హామీ చట్టాన్ని నిర్ధారించాలని, అందరికీ నిరుద్యోగ భృతిని కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మొత్తం పది డిమాండ్లతో యంగ్ ఇండియా దశలవారీగా రెండు నెలలపాటు విద్యార్థులకు వివరించి వారి నుండి సంతకాల సేకరణ చేయడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి విద్యార్థినీ విద్యార్థులు ఈ ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి జిల్లా సహాయ కార్యదర్శి సాయికిరణ్, పట్టణ కార్యదర్శి నందగోపాల్, పట్టణ ఉపాధ్యక్షులు జయపాల్, నందకిషోర్, సునీల్, విక్రం, విష్ణు, ప్రశాంత్, భరత్, మనోజ్ భాషా, ఏఐఎస్ఎ జిల్లా నాయకులు పృద్వి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం

**-ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు**



**లేపాక్షి మేజర్ న్యూస్:–** మండల పరిధిలోని గొంగటి పల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్ర గాయాలకు గురైనట్లు లేపాక్షి పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే టాటా ఏసీ (వాటర్ ట్యాంకర్ )లేపాక్షి నుండి దేమకేతే పల్లి వైపు వెళుతున్న సమయంలో సోమిరెడ్డిపల్లికి చెందిన నాగరాజు ద్విచక్ర వాహనంలో రహదారి వైపు గమనించకుండా జాతీయ రహదారిపై వచ్చారు. అప్పటికే అతి సమీపానికి చేరుకున్న వాటర్ ట్యాంకర్ ద్విచక్ర వాహనాన్ని ప్రమాదవశాత్తు ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగరాజు రెండు కాళ్లకు తీవ్రగాయాలు అయ్యాయి. బాధితుడిని 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు లేపాక్షి పోలీసులు తెలిపారు.

# డబుల్ ఎంట్రీ ఓట్లపై సమగ్ర విచారణ చేయాలి

**- తహసిల్దార్‌కి టిడిపి నాయకుల వినతి**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండల వ్యాప్తంగా డబుల్ ఎంట్రీ ఓట్ల పై సమగ్ర విచారణ జరిపి ఆధారా లు లేని వాటిని తిరస్కరించాలని టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో బిఎల్ఓ, బిఎల్ఏ ఇంటింటికి తిరిగి ఓటర్ వెరిఫికేషన్ లో భాగంగా డబల్ ఓట్లు ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారి ఓట్లను తొలగించారని, మరలా ఆ తొలగించిన ఓట్లను ఫామ్ 6 ద్వారా ఓటర్లుగా నమోదు చేస్తున్నారన్నారు. ఆధార్ మార్ఫింగ్ చేసి కొత్త ఓటర్లగా , స్థానికత ఆధారం లేకుండా నమోదు చేస్తున్నారని, వీటిపై విచారణ జరపాలని తాసిల్దారుని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ, పార్లమెంటరీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గుజ్జుల వెంకటేష్ ,యూత్ మండల అధ్యక్షుడు అంకె ఆనంద్ ,బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాజా రమేష్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య ,పి యాలేరు ,గ్రామ కమిటీ అధ్యక్షుడు రవితేజ రెడ్డి మురళి తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సత్య సాయి కుటీర పరిశ్రమ

# ఆధ్వర్యంలో నారాయణ సేవ



**పుట్టపర్తి కలెక్టరేట్ మేజర్ న్యూస్** పుట్టపర్తి పట్టణ కేంద్రంలో నెలకొల్పిన పంచముఖ ఆంజనేయ స్వామి సన్నిధి నందు శుక్ర వారం సత్యసాయి కుటీర పరిశ్రమ ఆధ్వర్యంలో నారాయణ సేవను ప్రారంభించారు.అన్నదాన కార్యక్రమం లో వందల సంఖ్యలో అన్నదానం నిర్వహించారు. కుటీర పరిశ్రమ అధ్వర్యంలో నారాయణ సేవ చేయడం ఆనందదాయకం అని రవి స్వామి తెలియజేశారు ఈ కార్యక్రమంలో సత్య సాయి కుటీర పరిశ్రమ సభ్యులు సాయి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంప్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** శ్రీ కృష్ణదేవరాయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ యన్ యస్ యస్ యూనిట్ –1, ఆధ్వర్యం లో శుక్రవారం స్పెషల్ క్యాంప్ మొదటి రోజు ఆకుతోటపల్లి మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలలో మొదటి రోజు ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆకుతోటపల్లి సర్పంచ్ గురు ప్రసాద్ , యస్ కె యు యన్ యస్ యస్ కోఆర్డినేటర్ ప్రొ. మురళీధర రావు , యస్ కె యు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి సోమశేఖర్, యన్ యస్ యస్ యూనిట్ –%×% ప్రోగ్రామ్ ఆఫీసర్ పీ సత్య సౌమ్య , యన్ యస్ యస్ యూనిట్ ఆఫీస్ స్టాఫ్ అదినారయన పాల్గొన్నారు. మొదటి రోజు స్పెషల్ క్యాంప్ లో భాగంగా యన్ యస్ యస్ వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి ఆరోగ్యం, పరిశుభ్రత పైన అవగాహన కల్పించారు.

# చైన్ స్నాచింగ్‌ను ఛేదించిన పోలీసులు..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురము నగరం లో చైన్ స్నాచింగ్ దొంగతనం చేసిన దొంగలు అరెస్ట్ .స్వాధీనము చేసుకొన్నవి:రూ.3,60,000 /-రుపాయలు విలువ చేసే 6 తులము ల బరువు గల రెండు బంగారు చైన్లు స్వాధీనము.

**నిందితుడి వివరాలు:** గోర యశ్వంత్, వయస్సు 31 సంవత్సరములు, తండ్రి లేట్ గొర క్రిష్ణ మూర్తి, నివాసము ఫ్లాట్ నెం.5, ఎం ఎం హెచ్ అపార్ట్మెంట్, మిత్ర సర్కిల్ దగ్గర, రెండవ రోడ్డు, అనంతపురము టౌన్. జొన్న శ్రావణి, వయస్సు 25 సం.లు, తండ్రి జొన్న వెంకటేశ్వర్లు, నివాసము ఫ్లాట్ నెం.5, ఎం ఎం హెచ్ అపార్ట్మెంట్, మిత్ర సర్కిల్ దగ్గర, రెండవ రోడ్డు, అనంతపురము టౌన్.

**నేపథ్యం:** పై కనపరచిన గోర యశ్వంత్, శ్రావణి ఇద్దరు అప్పులు చేసినారాని, సదరు అప్పులను తీర్చుకొనడానికి సులభంగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని వారి అపార్ట్మెంట్ లోనే గ్రౌండ్ ఫ్లోరే లో వున్న వృద్దురాలు మెడలో బంగారు గొలుసులను దొంగలించాలని నిర్ణయించుకొని నిన్నటి దినం అనగా 22.02.2024 వ తేదీ మధ్యాహ్నం సుమారు 1.30 గంటల సమయంలో సదరు వృద్దురాలు ఇంటి ముందర పడుకొని వుండగా ముద్దాయి శ్రావణి సమాచారం ఇవ్వగా యశ్వంత్ నల్లని భురా? ధరించి అపార్ట్మెంట్ లోని లిఫ్ట్ నుండి క్రిందకి వచ్చి వృద్దురాలు ఇంటిలో వారు బయటకు రాకుండా ఇంటి తలుపుకి గడియ పెట్టి మంచం మీద పడుకున్న వృద్దురాలు మెడలోని రెండు బంగారు గొలుసులను లాకోని అపార్ట్మెంట్ మెట్ల ద్వారా పైకి పరిగెత్తి పోయినాడు.

**అరెస్ట్ వివరాలు:** అనంతపురము జిల్లా ఎస్పీ, అనంతపురము డి.ఎస్.పి వీర రాఘవ రెడ్డి పర్యవేక్షణలో అనంతపురము మూడవ పట్టన పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్, ధరణి కిశోర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్



ఇస్మాయిల్, అనంతపురము నల్గోవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి గారు బృందాలుగా ఏర్పడి దొంగతనము జరిగిన 6 గంటల వ్యవదిలోనే అనంతపురము టౌన్ లోని ఎం ఎం హెచ్ అపార్ట్మెంట్ వద్ద ముద్దాయిని పట్టుకొని అతని వద్ద నుండి చోరీ కాబడిన రెండు బంగారు చైన్లను రికవరీ చేసి అరెస్టు చేయడమైనది.

**కేసుల వివరాలు:-** క్రైమ్ నెంబర్ 40/ 2024 కేసులో ముద్దాయిలు గా గుర్తించడం అయినది.

పై ముద్దాయిని అరెస్టు చేయడములో కీలక పాత్ర వహించిన రాజశ్రీ అనంతపురము మూడవ పట్టన పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ధరణి కిశోర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్, అనంతపురము నల్గోవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి మరియు వారి సిబ్బంది శివయ్య, జయరాం, ప్రభు, కళావతి, వెంకట సుబ్బమ్మ , సిసిఎస్ సిబ్బంది బాలకృష్ణ, లతీఫ్ లను అనంతపురము జిల్లా ఎస్పీ అభినందించినారు.

# హలో మాదిగ.. చలో గుత్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**రాయదుర్గం టౌన్ మేజర్ న్యూస్:** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ పై ఫిబ్రవరి 6, 7,8 ,తేదీలలో సుప్రీంకోర్టులో జరిగిన విచారణను, ఎస్సీ వర్గీకరణ త్వరలో జరగబోతున్నదని సాంకేతకాన్ని ఇంకా మనము చేయాల్సిన పోరాటాల గురించి ఏ విధంగా వర్గీకరణ పూర్తిస్థాయిలో ఎలా సాధించుకోవాలో అంశాలపై చర్చించడానికి ఈనెల 28న గుత్తి పట్టణంలో సితార కళ్యాణమండపంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు హరి గోపాల్ మాదిగ తెలిపారు. శుక్రవారం రాయ దుర్గం పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో చలో గుత్తి కరపత్రా లను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ తాలూకా అధ్యక్షుడు



కలేకుర్తి వన్నూరు స్వామి, తాలూకు ఉపాధ్యక్షులు కొత్తపల్లి గోవిందు, తాలుకా ప్రధాన కార్యదర్శి శిరిగేదొడ్డి తిప్పేస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏసఫ్, గుమ్మగట్టు మండల ఇంచార్జ్ సతీష్ తాలుక నాయకుల కలుగోడు హనుమంతు, రాయదుర్గం మండల అధ్యక్షుడు వన్నూరు, స్వామి,సీనియర్ నాయకులు బిటిపి మంజునాథ్, కలుగోడు గ్రామ ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు ఎన్ రామాంజనేయులు ,కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం

## - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి జాన్సన్ బాబు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి విద్యార్థులు సిద్ధంగా ఉండాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి జాన్సన్ బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో జరిగిన విలేకరు సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు వి జాన్సన్ బాబు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య, కుల్లాయిస్వామి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల వ్యతిరేక ప్రభుత్వమని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చారని అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు అమలుపరచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఉన్న వాటిని కూడా రద్దు చేయడం జరిగిందన్నారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారన్నారు. నేను అధికారంలోకొస్తే జూనియర్ డిగ్రీ యూనివర్సిటీల లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులు భర్తీ చేస్తానని ప్రతి బహిరంగ సభలో మాట ఇచ్చిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పోస్టులు భర్తీ చేయడంలో మాట మార్చారని తెలిపారు. అమ్మ ఒడి ప్రతి విద్యార్థికి ఇస్తానని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంట్లో ఒక విద్యార్థికి మాత్రమే ఇస్తాను అది కూడా షరతులు పెట్టి ఇవ్వడం జరిగింది పదైదు వేల రూపాయల ను 13వేల రూపాయలకు కుదిస్తూ వచ్చారని తెలిపారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం అయ్యారు. కనీసం విద్యార్థులు పడుకోవడానికి సరైనటువంటి గదులు లేవన్నారు.



విద్యార్థులకు మరుగుదొడ్లు గాని స్నానపు గదులు గాని మినరల్ వాటర్ ప్లాంట్‌లు గాని ఏ ఒక్క హాస్టల్లో కూడా లేవన్నారు. రాష్ట్రంలో విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు తీసుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా త్వరలో జరిగే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఏఐఎస్ఎఫ్ అగ్రభాగాన ఉండి పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమా మహేష్ ,నాయకులు హరికృష్ణ, ఆనంద్ ,అశోక్ ,భరత్ కిషోర్, వినయ్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్ష పదవికి రాజీనామా..

తనకల్లు, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కొనసా గుతున్న మండల పరిధి లోని కొక్కంటి క్రాస్ కి చెందిన వాల్మీకి అశోక్ నేను కొన్ని అనివార్య కారణాల వలన వాల్మీకి బోయ జిల్లా ఉపాధ్యక్షులు పదవికి రాజీనామా విషమమై రాష్ట్ర వాల్మీకి బోయ కోర్ కమిటీకి తెలియ జేశారు.

# 25న ప్రైవేట్ పాఠశాలల ప్రీ ప్రైమరీ టీచర్లకు ఎన్‌రీచ్మెంట్ కార్యక్రమం..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలలో పనిచేస్తు న్న ప్రీ ప్రైమరీ టీచర్ల కోసం టీచర్స్ ఎన్రిచ్మెంట్ కార్యక్రమం ఈనెల 25వ తేదీ ఆదివారం ఉదయం 8:30 నుండి సాయం త్రం ఐదు గంటల వరకు స్థానిక శ్రీ 7 కన్వెన్షన్ హాల్లో



నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ (అపుస్మ) జిల్లా అధ్యక్షులు పుల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని కమలా నగర్ లో ఉన్న ఆ సంఘం కార్యాలయంలో ఆయన అసోసియేషన్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా దాదాపు 1200 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు. విశాఖపట్నం కు చెందిన శ్రీ రామునాయుడు, వాణిశ్రీల ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం జిల్లాలోని ప్రతి ప్రైమరీ టీచర్స్ కు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సమావేశంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ శ్రీ రామిరెడ్డి ,స్టేట్ అడ్వైజర్ నాగపీరయ్య ,స్టేట్ కన్వీనర్ నాగరాజు ,గౌరవ అధ్యక్షుడు శ్రీ నాయుడు, సంజీవరెడ్డి, తేజేశ్వర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి ,అన్వర్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో వ్యక్తి మృతి

అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఆలూడి గ్రామానికి చెందిన రైతు గాదరప్ప కుమారుడు నరసింహరాజు (38 ) అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో శుక్రవారం మృతి చెంది నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తన పొలంలో పనిచేస్తుం డగా బోరు బావి కి సంబంధించిన స్టార్టర్ కాలిపోవడంతో, సమీప పొలంలో స్టార్టర్ రిపేర్ చేస్తున్న మెకానిక్ ను పిలుచుకొని రావడానికి పరిగెడుతున్న సమయంలో ఒక్కసారిగా



గుండెపోటు రావడంతో కుప్పకూలి అక్కడికక్కడే మృతి చెందాడు. పంట ఎండిపోతుందని పంటకు నీరు పెట్టడానికి త్రీఫేస్ విద్యుత్ సమయం సరిపోదని భావించి ఎక్కడ మెకానిక్ తనకు దొరకకుండా పోతాడని భావించి వెంటనే పిలుచుకొని వస్తామని పరిగెడుతుండగా హార్ట్ ఎటాక్ తో మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కు కోల్పోవడంతో కుటుంబం రోడ్డున పడే అవకాశం ఉందని ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆలూడి గ్రామస్తులు కోరుతున్నారు.

# మోకాళ్ళ నొప్పులకు ఫోర్టిస్‌లో అత్యుత్తమ చికిత్స

## - మీడియా సమావేశం నిర్వహించిన డాక్టర్ నవీన్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మోకాళ్ళ నొప్పులకు ఫోర్టిస్ లో అత్యుత్తమ చికిత్సను అందిస్తున్నామని బెంగళూరుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ నవీన్ వెల్లడించారు. శుక్రవారం నగరంలోని మాసినేని గ్రాండ్ లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోకాళ్ళ నొప్పులకు సంబంధించి ఎలాంటి



ఇబ్బందులు లేకుండా రోబోటిక్ టెక్నాలజీ తో అత్యుత్తమ చికిత్సను అందించే దిశగా తమ ఆసుపత్రి సేవలను అందిస్తోందని తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్మీ డిఫెన్స్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ప్యాకేజీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ప్రతి మూడవ శుక్రవారం నగరంలోని స్టార్ట్ డయాగ్నస్టిక్ సెంటర్ సమీపంలో ఉన్న క్యాన్సర్ ఆసుపత్రిలో సంప్రదించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా వారి ఆసుపత్రిలో చికిత్స తీసుకొని వచ్చిన రోగులతో ప్రత్యేకంగా మాట్లాడించారు. ఇందులో భాగంగా శివమ్మ రామమూర్తి సుధాకర్ రాజులు తమ వైద్య పరిస్థితిపై వివరించారు. మారుతున్న కాలానుగుణంగా కొత్త టెక్నాలజీ తో వైద్య సేవలను పునరుద్ధరించేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామని వారు వెల్లడించారు.

# పేదలకు దుస్తులు పంపిణీ..

కదిరి, మేజర్ న్యూస్ : పవిత్ర సబే భరాత్ పండుగను పట్టణం లోని ఈద్గా మైదానం వద్ద హబీబ్ షా బాబా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం పండుగ ను పురస్కరించుకొని పేదలకు దాన ధర్మాలు చేయడం ఆనవా యితీగా వస్తుందని, పేదలకు దుస్తులు పంపిణీ చేశామా న్నారు. కార్యక్ర మంలో నిర్వాహకులు మంజూర్



షాహ్నా వాజ్షాహ్, మఖ్బుల్ , అలీ ఖాన్, సోహైల్ ఖాన్, పాల్గొన్నారు.

# మడకశిర గ్రామీణ సిఐగా రాజకుమార్

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర ప్రాంత గ్రామీణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రాజకుమార్ ను అడ్మినిస్ట్రేషన్ గ్రౌండుకు లోబడి అధికారికంగా బదిలి చేస్తు పోలీసు ఉన్నతాధి కారులు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇప్పటి వరకు విధులు నిర్వహిస్తు వచ్చిన సిఐ సురేష్ బాబు ను శ్రీసత్యసాయి జిల్లా స్పెషల్ బ్రాంచ్ కు బదిలీ చేసారు.

# జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేద్దాం

**– జగనన్న మా మానస పుత్రిక వాలంటీర్ వ్యవస్థ**

**– వాలంటీర్లకు ఘనంగా సన్మానం**

**– కదిరి వైసిపి సమన్వయకర్త బిఎస్ మక్బుల్ అహ్మద్**



నల్ల చెరువు, మేజర్ న్యూస్ : మండలకేంద్రంలోని గీతా మందిరంలో శుక్రవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కదిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ అహ్మద్, హిందూపురం ఎంపి అభ్యర్థి శాంతమ్మ, వైసీపీ సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, నాయకులు వజ్ర భాస్కర్ రెడ్డి లు హాజ రయ్యారు. సమావే శంలో బిఎస్ మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ వాలంటీర్లు కేవలం గౌర వ వేతనం తీసుకొని ప్రభుత్వం అందించే పథకాలను లబ్ధిదా రులకు అందజేస్తు న్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మానసపుత్రిక ఈ వాలంటీర్ వ్యవస్థ అని, ప్రభుత్వ పథకా లను ప్రజలకు చేరువే యడంలో వాలంటీర్లు పాత్ర ఎనలేనిదని, అందుకే వాలంటీర్లు కంటే తనకెంత ఇష్ట మని తెలిపారు. కరోనా సమయంలో వాలం టీర్లు చేసిన సేవల కు దేశంలోని గుర్తింపు పొందడం జరిగిందని తెలిపారు. ముఖ్య మంత్రి జగ న్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవర త్నాలు పథకాల ను చంద్రబాబు నాయుడు కాపీ కొట్టి.. సూపర్ సిక్స్ పథకాలంటే ప్రజలను బురిడీ కొట్టిం చడానికి ప్రయత్నిస్తు న్నారని విమర్శిం చారు. చంద్రబాబు మాటలు నమ్మి మోస పోవద్దని ప్రజలను కోరారు. కదిరి ఎమ్మెల్యేగా తనను, హిందూపురం ఎంపీగా శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలుపునకు కృషి చేయాలని బిఎస్ మక్బుల్ అహ్మద్ కోరారు. అనంతరం వాలంటీర్లను బహు మతులు అందజేసి సన్మానిం చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాణమ్మ , ఏ వో రామక్రిష్ణ, కార్య క్రమంలో మండల కన్వీనర్ హైదర్ వలీ, జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, పాల ఏకలి సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ దశరథరామయ్య నాయుడు, సర్పంచ్ పంచ రత్నమ్మ, యస్ మొలకల పల్లి సింగిల్ విండో ప్రెసిడెంట్ బొమ్మిరెడ్డి హరి, సుధాకర్ రెడ్డి, ఆలయకమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, మైనార్టీ నాయకులు బావా ఖాన్, కే. శ్రీనివాసులు, లక్ష్మిపతి యాదవ్, శ్రీ కంటరెడ్డి సర్పంచ్లు సమివుల్లా, రమణా రెడ్డి, విష్ణు, యూసుఫ్, కొనపల్లి రమణా రెడ్డి, అల్లాపల్లి రామాంజి, కేశవ రెడ్డి, అభి మానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

# నడిమివంక సైడ్ వాల్ నిర్మాణం ఎందుకు చేపట్టలేదు?

**– ఎమ్మెల్యే అనంత పై జనసేన జిల్లా అధ్యక్షులు, అనంతపురం అర్బన్ ఇంచార్జ్ టిసి వరుణ్ ధ్వజం**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి నోరు తెరిస్తే అబద్దాలు చెప్పడం పరిపాటిగా మారింది. ఎప్పుడు చూసినా రూ. 800 కోట్లతో నగర అభివృద్ధి చేశానని చెబుతున్నారని, నడిమి వంక సైడ్ వాల్ నిర్మాణం ఏమైందంటే సమాధానం చెప్పేందుకు నాలుక కరుచుకుంటున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి వరుణ్ ఘాటుగా స్పందించారు. శుక్రవారం ఆయన నడిమి వంక పరివాహక ప్రాంతంలో పర్యటించారు. నడిమి వంకకు సైడ్ వాల్ లేకపోవడంతో గత రెండేళ్ల క్రితం వచ్చిన వరదలకు అనేక కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది అన్నారు. ఆ సమయంలో చేస్తామన్న రూ రెండు వేల ఆర్థిక సహాయం కూడా ఇంతవరకు చేయలేదని కాలనీవాసులు తమ దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే సైడ్ వాల్ నిర్మిస్తామని చెప్పి రెండేళ్లు పూర్తయింది. మీ పదవీకాలం ముగిసేందుకు మరో రెండు నెలల సమయం కూడా లేదు. ఇంకెప్పుడు ఇచ్చిన హామీని నిలుపుకుంటారని వరుణ్ ప్రశ్నించారు. కేవలం మాటలకు మాత్రమే పరిమితమయ్యే వైసిపి ప్రభుత్వంలో ఇలాంటివి సాధ్యం కావని చిత్తశుద్ధి కమిట్మెంట్ కలిగిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెబుతున్న విధంగా జనసేన టిడిపి ప్రజా ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, మైనార్టీ నాయకులు ఎస్.నజీర్, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు సిద్ధూ, అవుకు విజయకుమార్, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్ భాషా, నగర కార్యదర్శులు లాల్ స్వామి, కుమ్మరి మురళి, అంజి, సంపత్, వెంకటరమణ, ఆకుల అశోక్ మరియు నాయకులు ఎంసీ.బాలన్న, రహీం భాష, డాలర్ మధు, పాల్గొన్నారు.

# చలో విజయవాడ తరలిరండి..

**– ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు పిలుపు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యలపై ఈనెల 27న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. నరసింహులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీటీఎఫ్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం స్థానిక ఉపాధ్యాయ భవన్లో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి నరసింహులు హాజరై మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయ, కార్మికుల సమస్యల్ని పరిష్కరించడానికి చిత్తశుద్ధి ,ఒక నిర్దిష్టమైన అజెండా లేకుండా ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేవలం... ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలతో ఇప్పటికే రెండు సార్లు జరిపిన చర్చలను "కాలయాపన కు తప్ప ప్రయోజనం లేదన్నారు. పి ఆర్ సి కమిటీ వేసి 7నెలలు కాలయాపన చేసి ఎన్నికల ముందు కమిటీ సభ్యులు నియామకం "ఎన్నికల స్టంట్"గా ఉద్యోగ, ఉపాధ్యాయులకు అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం తెలుసుకుంటే మంచిది అని... వాగ్దానాలు అమలుకు చిత్తశుద్ధితో ముందుకు వెళ్ళాలని డిమాండ్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు ప్రభాకర్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ మాట్లాడుతూ ఫిబ్రవరి 27న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు చలో విజయవాడ కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిస్తూ కరపత్రికలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో.. జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి ఎస్ సి రాజుద్దీన్, గౌరవ సలహాదారు బి వెంకటేషులు, ఉపాధ్యక్షులు దేశాయి నాగరాజు, డేనియల్ బొమ్మయ్య ,సతీష్, జిల్లా నాయకులు సర్దార్ వలి, చిదంబరెడ్డి ,వన్నప్ప శ్రీనివాసులు, ఈరప్ప ,పుల్లయ్య, బాల రామ్మోహన్ సంగప్ప ,తదితరులు పాల్గొన్నారు.




## బంజారాల సింహగర్జనను విజయవంతం చేయండి

**– ఏఐబిఎస్ఎస్ డాక్టర్ ఫోరం సభ్యుడు డాక్టర్ రమణ నాయక్**

శింగనమల మేజర్ న్యూస్ : ఈనెల 25వ తేదీ కదిరిలో నిర్వహిస్తున్న బంజారాల సింహగర్జనను విజయవంతం చేయాలని ఏఐబిఎస్ఎస్ డాక్టర్ ఫోరం సభ్యుడు డాక్టర్ రమణ నాయక్ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర కార్యదర్శి చక్రి నాయక్. పుట్టపర్తి జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు నాయక్, కార్యదర్శి కాలు నాయక్. వీరితోపాటు వీరితోపాటు వైద్యులు డాక్టర్ రామస్వామి నాయక్. డాక్టర్ ఆనంద్ నాయక్. డాక్టర్ శివ శంకర్ నాయక్. డాక్టర్ లోకేష్ నాయక్. డాక్టర్ రాకేష్.లతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జాగో బంజారా. మరో నంగారా నినాదంతో నిర్వహిస్తున్న బహిరంగ సభ లో బంజారాల రాజకీయ .ఆర్థిక. సామాజిక న్యాయ సాధన కొరకు నిర్వహిస్తున్న బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బంజారా లు పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభని విజయవంతం చేయాలని కోరారు.

# లిప్ ప్రోగ్రాం పై కేజీబీవీ సందర్శించిన రాష్ట్రస్థాయి బృందం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : విద్యార్థులందరూ అన్ని సబ్జెక్టులు క్షుణ్ణంగా అవగాహన సాధిం చడం, భాషా నైపుణ్యం పెంపొందించుకోవడం, వ్రాయడం, చదవడంలో ప్రావీణ్యత సాధించడానికి అభ్యాసన అభివృద్ధి (లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం) పాఠశాల స్థాయిలో ఏ విధంగా అమలు చేస్తున్నారన్న విషయాన్ని తెలుసు కోవడానికి శుక్రవారం స్థానిక కేజీబీవీ బాలికల పాఠశాలను రాష్ట్ర స్థాయి బృందం సంద ర్శించింది . విద్యార్థు లందరూ చదవడం, రాయడం రావాలనే ఉద్దేశంతో ఈ ప్రోగ్రాం ప్రారంభించారని రాష్ట్రస్థాయి బృందం వారు తెలి పారు. ఈ సందర్భంగా పాఠశా లలో నిర్వహిస్తున్న బోధన, విద్యార్థుల ప్రగతి తదితర అంశా లను తెలుసుకున్నారు. అన్ని అంశాలను పరి శీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యా యులు, విద్యార్థులకు ఈ సందర్భంగా పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి బృంద సభ్యులు వెంకటర మణ, డేవిడ్, శ్రీనివా సులు, విజయ్ కుమా ర్, ఎంఈఓ కిరణ్మయి. ఎస్ ఓ ఫక్రుబి, బాలుర పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రాఘవ, మోహిధర్, సాలెహ, సీఆర్పీ బాబ్జాన్ పాల్గొన్నారు.

# టిడ్కో హౌస్ ముందు సెల్ఫీ చాలెంజ్..



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి అర్బన్ లో కర్ణాటక నాగేపల్లి సమీపంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో హౌస్ ల ముందు సెల్ఫీ చాలెంజ్ తో వైసీపీ ప్రభుత్వానికి సవాల్ విసిరిన తెలుగు యువత నాయకులు.. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, మాజీ మంత్రి వర్యులు డా శ్రీ పల్లె రఘునాథ రెడ్డి గారి ఆదేశాల మేరకు పట్టణ కన్వీనర్ రామాంజనేయులు గారి ఆధ్వర్యంలో టిడ్కో ఇండ్లను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వానికి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇండ్లు 90 శాతం పూర్తి అయిన వాటిని వైసీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే అర్ధాంతరంగా నిలిపివేసి లబ్దిదారులను మోసం చేశారని మండిపడ్డారు. ఇక్కడ దాదాపు 1200 వందలకు పైగా నిర్మాణంలో ఉన్న ఇండ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇస్తే ఎక్కడ తెలుగుదేశం పార్టీ పేరు వస్తుందని నియంతలా పోకడలతో నిలిపివేసి శిథిలావస్థకు చేరే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, పార్లమెంటు కార్యదర్శి బళ్ళారి సుధాకర్, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మనోహర్ మాల, నియోజకవర్గం ఉపాధ్యక్షులు వైవీ మురళీ, బొల్లి సుధీర్, నియోజకవర్గం కార్యదర్శి చిట్టిబాబు,పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు ముత్యాల మధుసూదన్, మాజీ కౌన్సిలర్ రాజప్ప, శ్రీరాములు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు వాలంటీర్లకు సన్మానం

**– హాజరుకానున్న ఎమ్మెల్యే దుద్దుకుంట**

అమడగూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద సంక్షేమం కోసం ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి చెర వేర్చడంలో వాలం టీర్లు కీలకపాత్ర పోషిం చడంతో ప్రభుత్వం వాలంటీర్లకు ప్రతి మండలంలోని సన్మా న కార్యక్రమాలు నిర్వహిస్తోంది. అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం లో నల్లమాడ, అమడ గూరు, ఓడి చెరువు మండలాల వాలం టీర్లకు నేడు ( శని వారం) ఓడి చెరువు మండలంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తు న్నారు. ఈ కార్యక్రమా నికి పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వాలంటీర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు ప్రకటనలో తెలిపారు. మండలంలోని వాలంటీర్లు ఓడి చెరువు మండలంలో జరిగే సన్మాన కార్యక్రమానికి హాజరుకా వాలన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

**– టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని చెంచుగారిపల్లి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఈశ్వర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని ధర్మవరం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. అనారో గ్యంతో ఈశ్వర్ రెడ్డి మృతి చెందిన సమా చారం అందుకున్న శ్రీరామ్ శుక్రవారం చెంచుగారి పల్లి లోని ఆయన స్వగృహానికి విచ్చేసి ఈశ్వర్ రెడ్డి మృతదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కరణం ప్రభా కర్, రమేష్ బాబు, అశ్వత్ రెడ్డి, తుమ్మల సూరి, వినోద్, భాబి, సిరాగారి పల్లి రవి, ఐటీడీపీ రవి, నరసింహ యాదవ్, కృష్ణయ్య యాదవ్, ప్రభాకర్, గంగాధర్, సాంబశివా రెడ్డి మురళి, తదిత రులు పాల్గొన్నారు.



## నేడు మాగోడు రంగనాథ స్వామి జలది ఉత్సవం



రొళ్ల, మేజర్ న్యూస్ : మండలానికి సమీపంలో కర్ణాటక రాష్ట్రము శిర తాలూకా మాగోడు గ్రామం కంభదా రంగనాథ స్వామి వారి జలది ఉత్సవాలు శనివారం ప్రాతః కాలానికే అత్యంత భక్తి శ్రద్ధ గ్రామం చెరువులో జరుగును. స్వామి వారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక వివిధ రకాల పూలు ఆభరణాలతో అలంకరణ చేసి దేవాలయం మాడ విధులా గుండా ఊరేగింపుగా చెరువు లోకి తీసుకెళ్లి గంగ స్నానం తో జలది ఉత్సవం నిర్వహించానున్నారు. ఉత్సవానికి ఆంధ్ర నుండి గాకా కర్ణాటక నుంచి వేలాది మంది భక్తులు పాల్గొని జలది నీటిని తల మీద పోయించుకుని మొక్కులు తీర్చుకుంటారు. 25న ఆదివారం గరుడ వాహనోత్సవం, 26న సోమవారం పూల రథోత్సవం,27న మంగళవారం ఆంజినేయ ఉత్సవం, 28న బుధవారం తల నీలాల సమర్పణ, 29న అన్నదానం, మార్చి 01న జాడి లెక్క చారం, 02 మరు పూజ మడి తేరు ఉత్సవం కార్యక్రమాలు ఉంటాయి. దక్షిణ భారతం లో జరిగే దేవత ఉత్సవంలో ఈ దేవత ఉత్సవం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది.

## విద్యార్థి తలపై కొట్టిన టీచర్

### – హెచ్ఎం కు షోకాజ్ నోటీసు జారీ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: డి.హీరేహాల్ మండలం కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ విజయ భారతి పదో తరగతి విద్యార్థి జగన్ తలపై ప్యాడ్ తో గత శనివారం కొట్టడంతో మూడు కుట్లు పడ్డాయి. ఈ విషయము డిఈవో దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించి గుత్తి డిప్యూటీ డీఈవో తో విచారణ చేయించారు. డిప్యూటీ డీఈవో సోమవారము పాఠశాలకు వెళ్లి విచారణ చేసి నివేదికను డిఈఓ కు అందజేయడం జరిగింది. విచారణ నివేదికను డిఇఓ క్షుణ్ణంగా పరిశీలించగా.... విద్యార్థి తలపై టీచరు కొట్టినట్లు ఆమె స్వయంగా ఒప్పుకోవడంతో ఆ టీచర్ పై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ఫ్రేమ్ చేశామని, ఆ పాఠశాల హెచ్ఎం కు షోకాజ్ నోటీసు జారీ చేశామని డిఈఓ బి.వరలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు 37వ వార్షికోత్సవం

రొళ్ల, మేజర్ న్యూస్ : రొళ్ల మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో వెలసిన శ్రీ శనిశ్వర దేవాలయం లో శనివారం 37వ వార్షికోత్సవ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ అర్చకులు తెలిపారు. ఆలయం నిర్మాణం 1988 లో జరిగి అప్పటి నుండి నిత్య పూజ కార్యక్రమాలు, మహమంగళరాతి, ప్రసాద వినియోగం కార్యక్రమాలు జరుగుతున్నాయి. మండల కేంద్రం లో ఉన్న ఆలయం ప్రత్యేక ప్రాధాన్యత ను సంతరించుకుంది. స్వామి వారికి మహిళలు భక్తి శ్రద్దలతో జ్యోతుల సమర్పించే కార్యక్రమాలు ఉంటాయి. భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించనున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మడకశిర మేజర్ న్యూస్ : విద్యుత్ సరఫరా అయ్యే ప్రధాన సర్వీసు 33 కెవి లైను అత్యవసర మరమత్తులు కారణంగా శనివారం మడకశిర ప్రాంతంలో అంతరాయం ఏర్పడనున్న దని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్సుబ్రహ్మణ్య ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా మడకశిర ఉపకేంద్రం, ఆర్ అనంతపు రం ఉపకేంద్రం , కల్లుమరి ఉప కేంద్రాల పరిదిలో శనివారం ఉదయం 8గంటల నుండి 10.30 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పాడనున్నదని తేలపారు. కావున మడకశిర, ఆర్ అనంతపురం , కళ్ళుమరి ఉపకేంద్రాల పరిధిలోని ఉన్న వినియోగదారులు సమస్యను గుర్తెరిగి విద్యుత్ అధికారులకు సహకరిం చాలని ఆయన కోరారు.

# జగన్మోహన్ రెడ్డి నువ్వు దేనికి సిద్ధం?

**– కేంద్రం ఇస్తున్న పథకాలలో నీ ఫోటోలు వేసుకోవడానికా?**
**– ప్రజా పోరు యాత్రలో బిజెపి నాయకులు**



**లేపాక్షి మేజర్ న్యూస్:** జగన్మోహన్ రెడ్డి నువ్వు దేనికి సిద్ధం? కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలలో నీ ఫోటోలు వేయించుకోవడానికా ? అని బిజెపి నాయకులు ప్రజా పోరా యాత్రలో ఎద్దేవ చేశారు. మండల పరిధిలోని కోడిపల్లి పంచాయితీ విభూతి పల్లి గ్రామంలో, చోళ సముద్రం పంచాయతీలో లేపాక్షి మండల ప్రజా పోరు కన్వీనర్ కేఎల్ బద్రి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ప్రజా పోరుయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజా పోరు జిల్లా కో కన్వీనర్ కె.వి చలపతి, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్ లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి వారు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నువ్వు దేనికి సిద్ధం ఉచితబియ్యం కేంద్రం ఇస్తుంటే బియ్యం బండ్లపై నీ ఫోటో వేసుకోవడానికి సిద్ధమా, చిన్నపిల్లలకు ఇచ్చే బాలామృతం పాల ప్యాకెట్ల పైన నీ ఫోటోలు వేసుకోవడానికి సిద్ధమా, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలు నువ్వు పేర్లు మార్చుకోవడానికి నువ్వు సిద్ధమా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని జగన్మోహన్ రెడ్డి తీరుపై విమర్శలు కురిపించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని ,అర్హులైన ప్రతి ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజల సంక్షేమమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధ్యేయమని ,పేదరికం నిర్మూలించడానికి కంకణం కట్టుకున్న ప్రధానమంత్రిని మరోసారి దేశ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అయితే కేంద్రం ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పేర్లు మార్చి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోలను వేసుకొని సొంత పథకాలుగా ప్రచారం చేస్తుందని ప్రజలు దీనిని గమనించాలని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఉపాధ్యక్షులు అరవింద్ ,చోళ సముద్రం నాగేంద్ర బాబు, సిద్దేశ్వరప్ప గంగప్ప, కోడిపల్లి గ్రామపంచాయతీ8వార్డ్ మెంబర్ కిరణ్ కుమార్, పంచాయతీ ఇంచార్జ్ నాగరాజు, కేఎన్ నాగరాజు, కృష్ణమూర్తి, వినయ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో గాడ్గే బాబా జయంతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని స్థానిక నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో గాడ్గే బాబా జయంతిని చేతి వృత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చేతివృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్యహాజరై జిల్లా నాయకులతో కలిసి గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగమయ్య మాట్లాడుతూ గాడ్గే బాబా సుప్ర సుబ్రకడు, సంచార భిక్ష మహారాష్ట్ర వ్యాప్తంగా తన భక్తుల సహకారం తీసుకొని వారంపరి పండుగలు నిర్వహించేవారన్నారు. గ్రామాలలో శుభ్రత, తోటి వారికి సాయపడే లక్షణం సేవ వంటివి ప్రచారం చేస్తుండేవారన్నారు. భారతదేశ వ్యాప్తంగా వివిధ రాజకీయ పక్షాల సేవా సంస్థలు ఆయన స్ఫూర్తిగా స్వీకరిస్తున్నారని తెలిపారు.వ్యక్తిగత జీవితం సన్యాసిగా సేవా కార్యక్రమాలు, పరిశుభ్రత, కుల వివక్షపై పోరాటం, జంతు బిల్లులకు వ్యతిరేకంగా పోరాటం, విద్యాసేవ, రోగుల ఆరోగ్యం, వ్యసనాలపై పోరాటం చేశారని కొనియాడారు. గోర్లు మేకల పెంపకదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోతులయ్య మాట్లాడుతూ బాబా ఘుట్కే బాబా ఆధ్యాత్మిక విషయాలను బోధించడంతోపాటు సాంఘిక సమస్యల గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడం సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ , దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ ,చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరి కృష్ణ ,ఉపాధ్యక్షులు సి నాగప్ప, చాకలి ఐలమ్మ ,సిపిఐ కార్యదర్శి నాగరాజు ,సమాఖ్య జిల్లా నాయకులు ధను, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల సమాఖ్య గోవిందరాజులు, రజక వృత్తిదారుల సమాఖ్యతాడపత్రి పట్టణ అధ్యక్షులు సూరి,చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు పెయింటర్ భూషణ, వెంకటేశు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## 25న సమీక్ష సమావేశం..

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రమైన లేపాక్షి గ్రామంలో వెలిసిన శ్రీ వీరభద్ర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి కొరకు ఆలయంలో గ్రామ పెద్దలు, భక్తాదుల తో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని లేపాక్షి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్ణం రమానందన్, ఆలయనిర్వాహణాధికారి ఎం.హెచ్ నరసింహమూర్తి, ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేదీ 07-3-2024 నుండి 11-03-2024 వరకు జరుగు బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు గురించి చర్చించుటకు గాను తేదీ 25-2-2024 వ తేదీ ఉదయం 10:00 గంటలకు లేపాక్షి ఆలయము నందు సమీక్ష సమావేశము ఏర్పాట్లు చేయడమైనదని, ఇందుకుగాను లేపాక్షి పంచాయితీ గ్రామ పెద్దలు,లేపాక్షి గ్రామంలో భక్తాదులు, ప్రజలు హాజరుకావాలని కోరారు .